ప్రభాతనవ
SINGIDI | తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
గురువారం 30 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 43 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## నేరచరిత్ర గొడ్డలి పార్టీ నేతది

**అందులో చేరిన వారంతా నేర చరితులే**
**సాక్ష్యాలను తారుమారు చేసిన వ్యక్తికి పరామర్శలా**
**ఏం మెజేస్ ఇద్దామని పరామర్శలకు వెళతారు**
**జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు**



వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కానీ వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ అధినేత ఉన్నారంటూ వైఎస్ జగన్‌పై ఆయన మండిపడ్డారు.

**- అమరావతి, జూలై29 (సింగిడి)**

2



## వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**అధికార పార్టీ తీరుకు నిరసనగా విపక్షాల వాకౌట్**

2



### అత్యుత్తమ డిజిటల్
## పౌరసేవల వేదికగా మీసేవ

**డిజిటల్ సేవల విస్తృతి, ప్రమాణాలు పెంచాలి**
**అధికారులతో సీఎస్ సంజయ్ జాజు**

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు మీ–సేవ వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ పౌర సేవల వేదికగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీ–సేవ విభాగం పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ఈ–గవర్నెన్స్ ప్రాజెక్టులు, డిజిటల్ సేవల పురోగతిని సిఎస్ సమీక్షించారు.

**- హైదరాబాద్,జూలై29 (సింగిడి)**

2

## ఏమీ కాదనే ధైర్యం... అందుకే

## పోలీసు శాఖలో కరప్షన్‌కు పోటీ అక్రమ సంబంధాల బలహీనత

# అవినీతి పర్వం!

పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసమే చట్ట పరిపాలనకు మూలస్తంభం. అయితే చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థలోనే వరుసగా వివాదాలు, అధికారులపై తీవ్రమైన ఆరోపణలు, వాటిపై తీసుకుంటున్న శాఖాపరమైన చర్యల తీరు ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తోంది. అధికార దుర్వినియోగం, అవినీతి, విధుల నిర్లక్ష్యం వంటి ఆరోపణలు ఎదురైనా... చాలాసార్లు చర్యలు వీఆర్ లేదా సస్పెన్షన్ వరకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో క్రమశిక్షణ కంటే వ్యవస్థలోని లొసుగులే రక్షణ కవచంగా మారుతున్నాయా? జవాబుదారీతనం కేవలం శాఖాపరమైన చర్యలకే పరిమితమవుతోందా? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. లంచాలు, అవినీతికి తోడు అక్రమ సంబంధాల బలహీనత కూడా పోలీస్ శాఖకు మాయని మచ్చలాగా మారుతున్నది.

**(స్టేట్ క్రైమ్ బ్యూరో - సింగిడి)**



**సన్నాయి నొక్కుల్లా చర్యలు!**
**పెద్దసార్లపై పెరుగుతున్న సందేహాలు**
**వీఆర్, సస్పెన్షన్లతోనే సరి**
**సిన్సియారిటీకి శిక్ష...**
**దారితప్పినోళ్లకే రక్ష**
**రాజకీయ జోక్యంపైనా చర్చ**
**లంచం అలవాటు చేసిందెవరు..?**

2

**ఘటనల పరంపర... పెరుగుతున్న ప్రశ్నలు**

ఇటీవలి కాలంలో వెలుగులోకి వచ్చిన పలు సంఘటనలు పరిపాలనా వైఖరిపై చర్చకు కారణమయ్యాయి. కోరుట్ల మాజీ ఎస్సై చిరంజీవి వ్యవహారంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా బాధితురాలికి సకాలంలో న్యాయం జరగలేదనే ఆరోపణలు వచ్చాయి. జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డి కేసులో అధికార దుర్వినియోగం, బ్లాక్‌మెయిల్ ఆరోపణల నేపథ్యంలో శాఖాపరమైన చర్యలు చేపట్టారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్‌పై నమోదైన లైంగిక వేధింపుల కేసు నేపథ్యంలో వీఆర్‌కు పంపించారు. మాజీ సీఐ శంకర్ రెడ్డి, మాజీ సీఐ జానకి రెడ్డి, అదనపు ఎస్పీలు భుజంగ రావు, తిరుపతన్న వ్యవహారాలు కూడా క్రమశిక్షణ, పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తాయి. ఆయా కేసులపై దర్యాప్తు, న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతున్నాయి.

**తాత్కాలిక చర్యలా... తుది శిక్షలా?**

తీవ్రమైన ఆరోపణలు వచ్చిన వెంటనే వీఆర్ లేదా సస్పెన్షన్ విధించడం పరిపాలనా ప్రక్రియలో భాగమే తప్ప అది తుది శిక్ష కాదని న్యాయ నిపుణులు గుర్తుచేస్తున్నారు. విచారణ పూర్తయ్యాక తిరిగి విధుల్లోకి చేరే అవకాశం ఉండటంతో నిరోధక ప్రభావం తగ్గుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో కఠిన చర్యల కంటే తాత్కాలిక పరిమితులే ఎక్కువగా కనిపిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**లొసుగులే రక్షణ కవచం**

సుప్రీంకోర్టు నిర్దేశించిన కాలపరిమితులు, చార్జిషీట్ దాఖలులో జాప్యం, ప్రాసిక్యూషన్ శాంక్షన్ ఆలస్యం, అంతర్గత విచారణల్లో నెమ్మదితనం వంటి అంశాలు క్రమశిక్షణ చర్యలను ప్రభావితం చేస్తున్నాయని న్యాయవర్గాలు పేర్కొంటున్నాయి. అదే విభాగానికి చెందిన అధికారుల చేతుల్లో విచారణలు ఉండటంతో స్వతంత్రత, పారదర్శకతపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



### తెలంగాణ వ్యాప్తంగా
## భారీ వర్షాలు

**ఉత్తర తెలంగాణలో జోరు వానలతో పొంగుతున్న వాగులు**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి. పలు చోట్ల వరద ఉద్ధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**- హైదరాబాద్,జూలై29 (సింగిడి)**

2

## కాళేశ్వరంపై కేటీఆర్ మాటలు సిగ్గుచేటు



2

**వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం**
**దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు**
**ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు.

**- న్యూఢిల్లీ,జూలై29 (సింగిడి)**

## సర్‌లో చురుకుగా పాల్గొనండి

**కాంగ్రెస్ బిఎల్‌ఎలకు భట్టి ఆదేశం**

ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్‌ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు.


**- న్యూఢిల్లీ,జూలై29 (సింగిడి)**



2

### పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లుకు
# లోక్‌సభ ఆమోదం

పరీక్షల అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా




**ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు.. మూడు నెలల్లోగా తీర్పునకు నిబంధన**
**నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు, మంత్రి రాజీనామా నేపథ్యంలో ఈ పరిణామం**
**పరీక్షల వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి**

2

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన పరీక్షల పేపర్ లీకేజీలు, అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు–2026'కు లోక్‌సభ బుధవారం ఆమోద ముద్ర వేసింది.

**- న్యూఢిల్లీ,జూలై29 (సింగిడి)**



### ట్రైనీ ఐపీఎస్‌కు
## 14 రోజుల రిమాండ్

**చంచల్‌గూడ జైలుకు తరలింపు**
**ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపుల కేసు**
**తమది ఇద్దరి అంగీకారంతో కూడిన సంబంధమని నిందితుడి వాదన**
**ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన ఉదయ్**

2



### మెట్రోలో ప్రయాణించిన
## తమిళ సీఎం విజయ్

తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ తన మార్క్ పాలన చూపిస్తున్నారు. ఓ కుర్ర ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకుంటే...ప్రజలకు ఎలాంటి కష్టాలు రాబోవని నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. **- చెన్నై (సింగిడి)**

2

### నిరుద్యోగులకు గుడ్ న్యూస్..
## 7437 ఉద్యోగాలకు నోటిఫికేషన్

**తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ**
**ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన**
**దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన**

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (TSLPRB) బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (SPF), ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు.

**- హైదరాబాద్,జూలై29 (సింగిడి)**



2

### పులుల సంరక్షణ
## మన బాధ్యత

2

భూమ్మీద జీవించే హక్కు సమస్త జీవరాశులది
అంతర్జాతీయ పులుల దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సురేఖ

### బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎప్పటికీ
## క్షమాపణ చెప్పను

**అమిత్ షాపై రాహుల్ గాంధీ మరోసారి ఆరోపణలు**
**క్షమాపణ చెప్పబోనని స్పష్టీకరణ**
**విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని ఆరోపణ**
**మేకులున్న లాఠీలు, షాక్ బ్యాటన్ల ప్రస్తావన**
**అమిత్ షా పోలీసులతో మాట్లాడారని వ్యాఖ్య**
**రాహుల్ ఆరోపణలను ఖండించిన కేంద్రం**

2

### సంక్షేమ పథకాలకు, ఓటర్ల జాబితా సవరణకు
## సంబంధం లేదు

2




**తెలంగాణ సీఈఓ**
**ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష**
**ఆగస్టు 3 నాటికి 100 శాతం డిజిటైజేషన్ పూర్తి చేయాలని ఆదేశం**
**ఒకే కుటుంబం ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని ఆదేశం**

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
30 జులై 2026

# కాళేశ్వరంపై కేటీఆర్ మాటలు సిగ్గుచేటు

వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళే



శ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎలోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

# ఏమీ కాదనే ధైర్యం... అందుకే అవినీతి పర్వం!

**రాజకీయ ప్రభావంపై**

**కొనసాగుతున్న చర్చ**

తెలంగాణ ఏర్పాటుకు ముందే పోస్టింగ్‌లు, బదిలీల్లో రాజకీయ ప్రభావం ఉందనే విమర్శలు ఉండేవి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఈ చర్చ కొనసాగింది. ముఖ్యంగా టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో కీలక పోస్టింగ్‌లు రాజకీయ ఆమోదంతోనే జరిగాయనే ఆరోపణలను ప్రతిపక్షాలు, విశ్లేషకులు పలుమార్లు ప్రస్తావించారు. అయితే అప్పటి ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండిస్తూ, పరిపాలనా అవసరాల మేరకే నిర్ణయాలు తీసుకున్నట్లు వివరణ ఇచ్చింది. ఈ విభిన్న వాదనలు పోలీసు వ్యవస్థ స్వతంత్రతపై చర్చను మరింత ముమ్మరం చేశాయి.

**ఫ్రెండ్లీ పోలీసింగ్... ఫలితం?**

ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ భావన కొన్ని ప్రాంతాల్లో సానుకూల ఫలితాలు ఇచ్చినప్పటికీ, మరికొన్ని చోట్ల బాధితుల ఫిర్యాదులపై ఆలస్యం, రాజీ ప్రయత్నాలు, సివిల్ వివాదాల్లో జోక్యం వంటి ఆరోపణలు వినిపించాయి. విధానం కంటే అమలులోని లోపాలే సమస్యగా మారాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**భూ వివాదాలు... పెరిగిన ఆరోపణలు**

హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ విస్తరణతో పాటు భూ వివాదాల్లో పోలీసుల జోక్యంపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. కోర్టుల్లో పరిష్కారం కావాల్సిన సివిల్ అంశాలు పోలీస్ స్టేషన్‌ల దాకా రావడం, సెటిల్‌మెంట్ ఆరోపణలు వెలుగుచూడడం చట్ట అమలు సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సంస్కరణలే శాశ్వత పరిష్కారం**

ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయాలంటే శాఖాపరమైన విచారణలు నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి కావాలి. తీవ్రమైన ఆరోపణలు రుజువైతే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పనిసరిగా అమలులోకి రావాలి. పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ వంటి స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం, పోస్టింగ్‌లు, బదిలీల్లో పారదర్శకత పెంచడం, రాజకీయ ప్రభావాన్ని తగ్గించడం, విచారణల్లో జాప్యాన్ని నివారించడం వంటి సంస్కరణల ద్వారానే జవాబుదారీతనం బలపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

# వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**అధికార పార్టీ తీరుకు నిరసనగా విపక్షాల వాకౌట్**

**న్యూఢిల్లీ,జూలై29 (సింగిడి):**

జాతీయ గేయం వందేమాతరంపై బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును కేంద్ర మంత్రి నిత్యానంద రారు ఈ నెల 24న ప్రవేశపెట్టారు. వందేమాతరాన్ని అవమానించినా, ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్-1971లో సవరణలు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం జాతీయ గీతమైన జనగణమనకు ఉన్న చట్టపరమైన రక్షణను వందేమాతరానికీ వర్తింపజేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బిల్లుపై సభలో చర్చ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేతలు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఇటీవల దిల్లీలో విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారని... దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చలో పాల్గొనాలని సభ్యులను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ పదే పదే కోరినప్పటికీ ఆందోళనలు విరమించలేదు. కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలె బిల్లుపై మాట్లాడుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వందేమాతరాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగణించి, దోషులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు.

# పులుల సంరక్షణ మన బాధ్యత

**హైదరాబాద్,జూలై29 (సింగిడి):**

పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించు కుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. పులుల సంరక్షణకు సంబంధించిన లఘు చిత్రాన్ని మంత్రి వీక్షించారు. కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినరు కుమార్, కొండా లకఋణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, పిసిసిఎఫ్ (డెవలప్ మెంట్) రత్నాకర్ జౌహరి, సిసిఎఫ్ టిజిఎస్ఎఫ్ఎ డైరక్టర్ ప్రియాంక వర్గీస్, సిసిఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం పలువురు అటవీశాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో 'ప్రాజెక్ట టైగర్' ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టిందని వివరించారు.ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ౖOలంగాణ రాష్ట్రానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వులో నీటి వనరుల అభివృద్ధి, వాటి ఆవాసాల మెరుగుదల, ఆధునిక రక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. కవ్వాల్ టైగర్ రిజర్వు లో పులుల సంఖ్యను వృద్ధి చేసేందుకు టైగర్ రీఇంట్రడక్షన్ ను చేపట్టినట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వుతో అనుసంధానించి పులుల సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు. దీంతోపాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాలను అటవీ శాఖ అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. అడవులను కాపాడుకుందామని, వన్యప్రాణులను సంరక్షిద్దామని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందిద్దామని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా పులుల సంరక్షణకు అటవీ శాఖతో పాటు, ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ గారు పిలుపునిచ్చారు. ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ఉద్దేశించి 'అటవీ సంపదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో పనిచేసి భావి తరాలకు పచ్చని తెలంగాణను అందించాలి' అని మంత్రి దిశా నిర్దేశర చేశారు. అటవీ సంపద, వన్య ప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన పలువురు అటవీ శాఖ ఉద్యోగులకు ప్రశాంస పత్రం తో పాటు, నగదు బహుమతిని మంత్రి సురేఖ అందించారు. అదే విధంగా అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రాలేఖన పోటీలో గెలిచిన విద్యార్థులకు మంత్రి సురేఖ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు.

# అత్యుత్తమ డిజిటల్ పౌరసేవల వేదికగా మీసేవ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి మీ-సేవ ద్వారా అందించే సేవల పరిధిని మరింత విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అనేక సేవలు మీ-సేవ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను ఈ వేదికలో చేర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు డేటా ఆధారిత పరిష్కారాలను మీ-సేవ వ్యవస్థతో అనుసంధానించి, ఈ-గవర్నెన్స్ సేవలను ప్రజల ముంగిటకు మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనన్ని ఎక్కువ సేవలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమయానుకూలమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ప్రధాన కార్యదర్శి, మీ-సేవను దేశంలోనే ఆదర్శవంతమైన పౌర సేవల వేదికగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, మీ-సేవ డైరెక్టర్ రవికిరణ్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సర్‌లో చురుకుగా పాల్గొనండి

ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

# పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ,జూలై29 (సింగిడి)**

రెండు రోజుల పాటు వాడివేడిగా సాగిన చర్చల అనంతరం వాయిస్ ఓటు ద్వారా ఈ కీలక బిల్లును సభ ఆమోదించింది. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. 2024 నాటి చట్టానికి సవరణలు చేస్తూ రూపొందించిన ఈ కొత్త బిల్లులో అత్యంత కఠినమైన నిబంధనలను చేర్చారు. దీని ప్రకారం పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే దోషులకు గరిష్ఠంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేగాక దోషుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈ చట్టం కల్పిస్తుంది. ఈ తరహా కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుంది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టం తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

# నేరచరిత్ర గొడ్డలి పార్టీ నేతది

బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై వారు చర్చించారు. శ్రీకాకుళం జైలులో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజును గురువారం మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించనున్నారనే విషయాన్ని సీఎం దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. వ్యవస్థల నిర్మాణం చేసే వాళ్లు చట్టాలను గౌరవిస్తూ వాటికి లోబడి నడుచుకుంటారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కానీ గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదన్నారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలి చేద్దామనుకున్న వారిని పరామర్శించడం ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇస్తారంటూ వైసీపీ అధినేత తీరును ఎండగట్టారు. గతంలో కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం అతడిని ఆసుపత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదని అన్నారు. పుట్టిన రోజులకు గొడ్డళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింసా ప్రవృత్తి ఆ పార్టీదని ఆయన అభివర్ణించారు. నేరాల నియంత్రణకు 2014-19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 15 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే 2019-24 మధ్య వాటికి మెయింటైనెన్స్ లేకపోవడంతో అవి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే.. వాటన్నింటినీ పునరుద్ధరించటంతో నేరస్తుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నామని వివరించారు. రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ చనిపోతే.. దానిని హత్యగా చిత్రీకరించి రాజకీయంగా ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సీసీ టీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోక ముడిచారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి.. దానిని ఎదుటి వారిపై రుద్దాలని చూస్తారని వ్యాఖ్యానించారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్తుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటి వారిపై రుద్దాలని చూస్తారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించడమే గొడ్డలి పార్టీ పనిగా పెట్టుకుంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# సంక్షేమ పథకాలకు, ఓటర్ల జాబితా సవరణకు సంబంధం లేదు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. తప్పులు లేని కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ఏకైక లక్ష్యమని ఆయన వివరించారు. బుధవారం ఆయన జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఫారాల సమర్పణకు మరో ఐదు రోజులే గడువు ఉన్నందున, ఆగస్టు 3వ తేదీ నాటికి 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 76 శాతం డిజిటలైజేషన్ పూర్తి కాగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ ప్రక్రియ 90 శాతానికి చేరిందని తెలిపారు. ఖానాపూర్, బాలకొండ, ఎల్లారెడ్డి, హుజూర్‌నగర్, నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల, బోథ్ నియోజకవర్గాల్లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసిన అధికారులను ఆయన అభినందించారు. శేరిలింగంపల్లి, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం వంటి పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. ఓటరు వివరాలను అప్‌లోడ్ చేసే సమయంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్‌వైజర్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరినీ ఒకే పోలింగ్ కేంద్రానికి కేటాయించాలని, అలాగే మరణించినా లేదా చిరునామా మారిన ఓటర్ల జాబితాను సిద్ధం చేసేటప్పుడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఈఓ స్పష్టం చేశారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని పేర్కొన్నారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ.. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమైన వాతావరణంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.హనుమకొండ, జె.భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, ఖమ్మం, కుమురం భీమ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక, ములుగు, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎప్పటికీ క్షమాపణ చెప్పను

**న్యూఢిల్లీ,జూలై29 (సింగిడి)**



లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పేందుకు కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు. జంతర్‌మంతర్‌లో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాత్ర ఉందన్న ఆరోపణలను మరోసారి పునరుద్ఘాటించారు. ''అమిత్ షానే ఆదేశాలు ఇచ్చి ఉండాలి.. లేకపోతే ఏం జరుగుతోందో ఆయనకు తెలియకపోయి ఉండాలి'' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

పార్లమెంట్ సమావేశం వాయిదా పడిన తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడారు. క్షమాపణ చెబితే ప్రసంగం కొనసాగించేందుకు అవకాశం ఇస్తామని తనకు చెప్పారని, కానీ బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు తాను ఎప్పటికీ క్షమాపణ చెప్పబోనని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా దేశానికి సంబంధించిన కీలక అంశాలను లేవనెత్తే హక్కు తనకు ఉందని అన్నారు.

నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని రాహుల్ ఆరోపించారు. ఒక విద్యార్థి కంటి చూపు కోల్పోయే పరిస్థితి వచ్చిందని, దీనికి సంబంధించిన ఎయిమ్స్ వైద్య నివేదికను తాను చూశానని చెప్పారు. మేకులున్న లాఠీలు, షాక్ బ్యాటన్లతో మహిళలు, మైనర్లపై కూడా దాడులు చేశారని ఆరోపించారు. నిరసన సమయంలో అమిత్ షా పోలీసు అధికారులతో మాట్లాడడం తాను స్వయంగా చూశానని కూడా పేర్కొన్నారు. ఆ తర్వాత జితేంద్ర సింగ్ కు అమిత్ షా నుంచి వరుసగా కాల్స్ వచ్చాయని అన్నారు.

అంతకుముందు లోక్‌సభలో రాహుల్ చేసిన ఆరోపణలపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలకు ఆధారాలు చూపాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. స్పీకర్ ఓం బిర్లా కూడా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దని సూచించారు. మరోవైపు రాహుల్ ఆరోపణలను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పూర్తిగా ఖండించారు. నిరసనల సమయంలో కాల్పులు జరగలేదని, అలాంటి ఆదేశాలు కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

ఈ మేరకు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు**

తాజా నోటిఫికేషన్ల ప్రకారం, అత్యధికంగా పోలీసు శాఖలోనే పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఆర్మ్‌డ్ రిజర్వ్ (AR) కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 148 సివిల్ సబ్-ఇన్స్పెక్టర్లు (SI), 14 రిజర్వ్ ఎస్సై (AR), 12 రిజర్వ్ ఎస్సై (TGSP), 3 రిజర్వ్ ఎస్సై (SARCPL), 23 అసిస్టెంట్ ఎస్సై (FPB), 24 పోలీస్ కానిస్టేబుల్ (SARCPL), 20 పోలీస్ కానిస్టేబుల్ డ్రైవర్ (PTO), 7 పోలీస్ కానిస్టేబుల్ మెకానిక్ (PTO) పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు.

రెండో నోటిఫికేషన్ కింద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (SPF) విభాగంలో 1,380 కానిస్టేబుల్, 44 ఎస్సై పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ & సివిల్ డిఫెన్స్ విభాగంలో 751 ఫైర్ ఫైటర్లు, 39 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇక జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగంలో 14 డిప్యూటీ జైలర్ (పురుషులు), ఒక డిప్యూటీ జైలర్ (మహిళ), 196 వార్డర్ (పురుషులు), 12 వార్డర్ (మహిళ) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు.

**అభ్యర్థులకు కీలక సూచనలు**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని టీఎస్ఎల్ పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్లలోని వివరాలను క్షుణ్ణంగా చదివి, అర్హతలను నిర్ధారించుకున్న తర్వాత అధికారిక వెబ్‌సైట్ tgprb.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందే సివిల్ సర్జన్‌తో వైద్య పరీక్షలు చేయించుకుని, తాము నిర్దేశిత శారీరక, వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నామో లేదో నిర్ధారించుకోవాలని ఆయన హితవు పలికారు. దీనివల్ల తదుపరి దశలో నిరాశకు గురికాకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

# ట్రైనీ ఐపీఎస్‌కు 14 రోజుల రిమాండ్

ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో అరెస్టయిన ట్రైనీ ఐపీఎస్ ఎం. ఉదయ్ కృష్ణారెడ్డికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మంగళవారం అరెస్టయిన ఆయన్ను పోలీసులు బుధవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి, ఆగస్టు 11 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఉదయ్‌ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో తనతో పాటు శిక్షణ పొందుతున్న 30 ఏళ్ల మహిళా అధికారిణిని లైంగికంగా వేధించాడని ఉదయ్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. పదే పదే లైంగిక వేధింపులకు గురిచేయడం, వాట్సాప్‌లో అసభ్యకర సందేశాలు పంపడం, వెంటపడడడం (స్టాకింగ్), అక్రమంగా నిర్బంధించడం, శారీరకంగా దాడి చేసి బెదిరింపులకు పాల్పడటం వంటివి ఫిర్యాదులో ఉన్నాయి. అంతేకాకుండా, రహస్యంగా ప్రైవేట్ వీడియో తీసి, దానిని ఆమె భర్తకు పంపి బ్లాక్‌మెయిల్ చేశారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనెల 18న బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద లైంగిక వేధింపులు, మహిళ పట్ల నేరపూరిత బలప్రయోగం, గోప్యతకు భంగం కలిగించడం, అశ్లీల సమాచారాన్ని ప్రసారం చేయడం వంటి అభియోగాలతో కేసు నమోదు చేశారు. అరెస్టు అనంతరం పోలీసులు ఉదయ్‌ను అశోక్ నగర్‌లోని ఆయన నివాసానికి తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసినట్లు సమాచారం. మరోవైపు, తనపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని, న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని ఉదయ్ కృష్ణారెడ్డి ఇటీవల సోషల్ మీడియా ద్వారా తెలిపారు. బాధితురాలితో తనకు ఏడాదిగా (2025 జూన్ 2025) సంబంధం ఉందని, ఆమెకు వివాహం జరిగిన తర్వాత కూడా అది కొనసాగిందని ఆయన వాదిస్తున్నారు. తమ సంబంధం ఇద్దరి అంగీకారంతోనే జరిగిందని నిరూపించడానికి తన వద్ద ఫొటోలు, వీడియోల రూపంలో ఆధారాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 21న మోతీనగర్‌లోని బంధువుల ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించడంతో ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. ఇది ఆత్మహత్యాయత్నమని ప్రచారం జరిగినా, సానుభూతి కోసమే ఇలా చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక ఆయన అదృశ్యమయ్యారని వార్తలు వచ్చాయి. అయితే, తనపై ఆరోపణలు రావడంతో అనారోగ్యం పాలైన నాయనమ్మను చూసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఉల్లపాలెం వెళ్లానని, తాను పారిపోలేదని ఆయన

# మెట్రోలో ప్రయాణించిన తమిళ సీఎం విజయ్

తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ తన మార్క్ పాలన చూపిస్తున్నారు. ఓ కుర్ర ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకుంటే...ప్రజలకు ఎలాంటి కష్టాలు రాబోవని నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు, అనేక రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, సరికొత్త పాలన అందిస్తున్నారు. ఇక లేటెస్ట్ గా చెన్నై మెట్రోలో ప్రయాణించి అందరికీ షాక్ ఇచ్చారు సీఎం విజయ్. మెట్రో రైలులో ఓ సామాన్య ప్రయాణికుడిలాగా బుధవారం ప్రయాణించారు. నందనం వరకు మెట్రోలో వెళుతూ తోటి ప్రయాణికులతో సరదాగా మాట్లాడి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విజయ్ ని చూసి ప్రయాణికులు, అభిమానులు ఉత్సాహంతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ వీడియో వైరల్ గా మారింది.

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 30-7-2026



# రోడ్డు నిర్మాణ పనులను..
# త్వరితగతిన పూర్తి చేయాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూలై 29 (సింగిడి) :** సిఎంసి కొంపల్లి సర్కిల్ దూలపల్లి పారిశ్రామికవాడలో జీడిమెట్ల ఐలా వద్ద నుంచి దూలపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణతో పాటు నూతన రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 2.20 కిలోమీటర్ల పొడవు, 50 ఫీట్ల వెడల్పుతో సుమారు 10.90 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఈ రోడ్డు విస్తరణతో 20 ఫీట్ల రోడ్డు 50 ఫీట్ల రోడ్డుగా విస్తరించడం ద్వారా భారీ వాహనాల ప్రయాణంతో పాటు దూలపల్లి, కొంపల్లి వంటి సమీప ప్రాంతాలవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పారిశ్రామికవాడలో రోడ్డు విస్తరణలో భాగంగా 153 విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులతో



పాటు రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న 66 చెట్లను ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వేరే ప్రాంతానికి తరలించేందుకు చేపట్టవలసిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా నాలాలపై ఉండే కల్వర్ట్ లను వెంటనే పూర్తి చేయాలి. దూలపల్లి – జీడిమెట్ల పారిశ్రామిక వాడలను కలుపుతూ చేపట్టే ఈ రోడ్డు నిర్మాణ పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయపరచుకుంటూ నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులను చక చకా పూర్తి చేసేందుకు పారిశ్రామిక వాడనుండి వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దారి మల్లింపు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఏఈఈ నరేష్, మాజీ ప్రజా ప్రతినిధులు చింతల దేవేందర్ యాదవ్, సురేష్ రెడ్డి, దప్పు కిరణ్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు వెంకటేష్, మహేష్, మధు, వారాల వినోద్, బర్మా రాజు, బర్మ ప్రవీణ్, బర్మా శ్రీకాంత్, మంత్రి రఘు, గుర్రాల గోపాల్, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్, ఇస్మాయిల్, శేషా చారి, దూలపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రెసిడెంట్ సాంబశివరావు, జీడిమెట్ల ఐలా ప్రెసిడెంట్ సాయి కిషోర్, సభ్యులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

- ఎస్ఐఆర్‌లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత
- ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం స్థానికంగానే ఓటరు నమోదు చేయించుకోండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి



**పటాన్చెరు, జూలై 29 (సింగిడి) :** మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఇతర రాష్ట్రాల ఓటర్లు స్థానికంగానే తమ ఓటు వివరాలను నమోదు చేసుకుని.. పటాన్చెరు నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో రాజస్థాన్, గుజరాత్, శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతా లకు చెందిన ప్రజలతోపాటు, వివిధ రంగాల వ్యాపారస్తులతో ఎస్ఐఆర్ అంశంపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై దిశ నిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం 25 సంవత్సరాల తర్వాత ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపడుతోందాన్ని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు స్థానికంగా నివాసమే ఏర్పాటు చేసుకొని తమ జీవనాన్ని కొనసాగిస్తు న్నారని.. వారందరూ విధిగా స్థానికంగానే ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రజలందరినీ సొంత బిడ్డల వలె చూసుకుంటున్నామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని.. వివరాలు నమోదు చేయించుకొని వారందరూ తప్పనిసరిగా వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, విజయ్ కుమార్, బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట ఠాణాను సందర్శించిన ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, జూలై 29(సింగిడి) :** వార్షిక తనిఖీలలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ బుధవారం జిల్లా పరిధిలోని మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ డివిజన్ డీఎస్పీ అంజయ్య బొకే అందజేసి జిల్లా ఎస్పీ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, విధి నిర్వహణలో వారి సన్నద్ధత, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, స్టేషన్ హౌస్ రికార్డులు, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లు, బైండోవర్ కేసులు, మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల దర్యాప్తు, పోక్సో కేసుల పురోగతి,ఎన్ డి పి ఎస్ కేసులు, ఆస్తుల నిర్వహణ, మాల్ఖానా, స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్స్ నమోదు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల పనితీరు,









వికారాబాద్ రక్షణ నేత్రం కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన కెమెరాల వినియోగం, గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం సమన్వయం పెంపొందిస్తూ,వికారాబాద్ సురక్ష మిత్ర కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలపై అవగాహన, మహిళలు మరియు చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకట్, మోమిన్‌పేట ఎస్ఐ భారత్ భూషణ్, పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయండి

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జూలై 29(సింగిడి) :** అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ వివరాలు నమోదు చేయించుకునేలా మరింత అవగాహన కల్పించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు. బుధవారం రామచంద్రపురం డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ భారతీ నగర్, రామచంద్రపురం డివిజన్ల బూత్ లెవెల్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు అద్భుతంగా పనిచేస్తున్నప్పటికిని.. నమోదు శాతం ఆశించినంతగా లేదని తెలిపారు. ప్రక్రియ ముగియడానికి ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని.. ఎస్ఐఆర్ లో పాల్గొనని ఓటర్లను స్వయంగా కలుసుకొని.. వివరాలు అందించేలా అవగాహన కల్పించాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు అత్యంత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, పృథ్వీరాజ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**అల్వాల్, జూలై 29 (సింగిడి) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అల్వాల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ, సీనియర్ నాయకుడు శ్రీ అల్లి శ్రీనివాస్ ముదిరాజ్ బుధవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను చూసి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు జరిగి పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో చేరిన శ్రీ అల్లి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సేవలకు ఆకర్షితుడై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సాయి, విష్ణు, మహేందర్, శ్రీనివాస్, కృష్ణా, రవీందర్, కవిత, శిల్పా, లావణ్య, విజయ, అనసూర్య, స్నేహితులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, రాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, అరుణ్ రావు, సందీప్ రెడ్డి, నాందేవ్, సతీష్, హనుమాన్ చారి, మల్లేష్ యాదవ్, రాజేష్, నర్సింగ్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**అల్వాల్, జూలై 29 (సింగిడి) :** గురు పౌర్ణమి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ లైయోలా కాలేజ్ రోడ్‌లోని శ్రీ దత్త సాయి బాబా దేవాలయంలో నిర్వహించిన 19వ గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం కల్పించే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. గురువుల ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో జ్ఞానం, సద్బుద్ధి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆధ్యాత్మికత, సేవాభావం పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు



నర్సింగ్ యాదవ్, చంద్రకళ, మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, సురేందర్ రెడ్డి, శరణగిరి అరుణ్ రావు, యాదగిరి, సురేష్, వెంకటేష్, అరుణ్, భరత్, స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదయ్యేలా చూడండి





- ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించండి
- డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**జవహర్ నగర్, జూలై 29 (సింగిడి) :** జవహర్ నగర్‌లో అర్హులైన ప్రతి ఓటర్ పేరు ఓటర్ జాబితాలో నమోదయ్యాలా చూడాలని ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ పరిధిలోని చంద్రపురి కాలనీ డివిజన్లో కొనసాగుతున్న స్పెషల్ ఎంటెన్సీ రివిజన్ కార్యక్రమానికి బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల కాంతం తో కలిసి పరిశీలించారు. అనంతరం కాప్రా తాసిల్దార్ మతిన్ తదితర రెవెన్యూ బృందం తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని ఎవరి ఓటర్ పేరు అన్యాయంగా తొలగించబడకుండా ఇంటింటికి వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలన చేపట్టాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతంగా తెలంగాణలో నిర్వహిస్తున్నందుకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జవహర్ నగర్ లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం శరవేగంగా జరుగుతున్నందుకు పార్టీ శ్రేణులను అభినందించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్వోలు, బిఎల్ఎలు తదితరులు పాల్గొన్నారు.


# తాడేపల్లిగూడెంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 29 (సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని కలిసి దిగిన అరుదైన ఫోటోతో రూపొందించిన ఫ్రేమ్‌ను ఆయనకు జ్ఞాపికగా బహుకరించారు. ఆ ఫోటోను ఆసక్తిగా పరిశీలించిన జగన్ మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, జ్ఞాపికను అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ సాయి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

### ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 29 (సింగిడి) :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ శ్రీ సాయి గణపతి దేవాలయంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో గురువుకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. సమాజంలో అజ్ఞానమనే చీకట్లను తొలగించి, జ్ఞాన మార్గంలో నడిపించే గురువులకు కృతజ్ఞతలు తెలుపుకోవడానికి గురు పౌర్ణమి ఎంతో పవిత్రమైన రోజని పేర్కొన్నారు. మానసిక ప్రశాంతతకు, సన్మార్గంలో పయనించడానికి ఆధ్యాత్మికత ఎంతో దోహదపడు తుందని వ్యాఖ్యానించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పవిత్రమైన రోజున నియోజకవర్గ ప్రజలకు, భక్తులకు ఎమ్మెల్యే గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎంత దూరంలోనైనా పని చేయడానికి సిద్ధంగా ఉండాలి

### యువ ఉద్యోగులకు జగ్గారెడ్డి సూచన



**సంగారెడ్డి బ్యూరో, జూలై 29 (సింగిడి) :** తాను ఐదేళ్ల వయస్సు ఉన్నప్పుడు నర్స్ గా జిల్లా లోని మారుమూల ప్రాంతాల్లో ఎలా పనిచేసేదో.. రవాణా సౌకర్యాలు సరిగా లేని ఆరోజుల్లో ఎలా విధులకు హాజరయ్యేధో వివరించిన జగ్గారెడ్డి. ఈరోజుల్లో ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు మారుమూల ప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడటం లేదని, తమకు దగ్గరగా ఉన్న టౌన్ లోనో, ఊరిలోనో పోస్టింగ్ ల కోసం పైరవీలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగం ప్రారంభించిన తొలినాళ్ళ లో మారుమూల ప్రాంతాల్లో పని చేయాలని, తద్వారా కొత్త అనుభవాలు వస్తాయని, ఆ అనుభవాలు వారి ఉద్యోగ జీవితం లో ఉపయోగపడతాయని జగ్గారెడ్డి హితవు పలికారు. జగ్గారెడ్డి గారి అమ్మ జమాయమ్మ ఆరోజుల్లో ఎలా పని చేసేదో వివరించారు.

# ఎడిటోరియల్

Editorial

## పరీక్షల బిల్లుతో సమస్య సమిసిపోయేనా?


పిల్లికి చెలగాటం...ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా మన పరీక్షల విధానం మారింది. ఇటీవల నీట్ ప్రవేశ పరీక్షల లీక్‌తో మన పరీక్షల విధానం ఎంత డొల్లగా ఉందో తేలిపోయింది. డబ్బులకు కక్కుర్తి పడే లెక్చరర్లు ఉండడం దౌర్భాగ్యం. విద్యార్థులు ఏమైతేనేమి మనకు కాసులు రాలుతున్నాయని పేపర్లను లీక్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలి నీట్ పేపర్ లీక్‌తో కాక్రోచ్ పార్టీ ఉద్యమించడం, అంతే స్పీడ్‌గా ఇప్పుడు పార్లమెంటులో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ సాగుతోంది. ఈ చర్చలో గమనించిన విషయమేమిటంటే విపక్షాలకు కూడా పకడ్బందీ విధానం ఎలా అమలు చేయాలన్న దానిపై అవగాహన లేదని తేలిపోయింది. చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, గగోయ్, అఖిలేశ్ యాదవ్‌లు విమర్శలు చేశారే తప్ప పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అసవరమైన సూచనలు చేయలేక పోయారు. కాక్రచ్ ఉద్యమాన్ని ముందుకేసుకుని ప్రభుత్వాన్ని తూర్పారాబట్టడం మాత్రమే చేస్తున్నారు. పరీక్షలను ఎలా పకడ్బందీగా ఎలా నిర్వహించాలో నిర్మాణాత్మక సూచనలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఎంతసేపు శిక్షలపైనే దృష్టి పెట్టింది తప్ప, పరీక్షలను పక్కాగా నిర్వహించడం ఎలా అన్నదానిపై దృష్టి సారించడం లేదు. నిజంగానే ఆదరాబాదరాగా తెచ్చిన ఈ బిల్లులో కఠిన శిక్షలతో పాటు, పరీక్షలను సంస్కరించే విధంగా నిబంధనలు పొందుపర్చాలి. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. అయితే మంత్రి రాజీనామాతోనే భ్రష్టుపట్టిన మన దేశ విద్యా వ్యవస్థ మారిపోదు. పరీక్ష పేపర్ లీకేజీలు, అవకతవకలు, అవినీతి వంటి సమస్యలు తొలగిపోవాటంలే పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ఎందుకంటే పేపర్ లీకేజీలకు మూలం డబ్బుల మాయగా ఉంది. ఈజీగా డబ్బు సంపాదించే క్రమంలో ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు. మెడికల్ కాలేజీల ప్రవేశానికి లక్షల మంది రాసే పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చట్టబద్ధతను సమీక్షించాలి. వాస్తవానికి ఎన్టీఏ అనేది ఒక అకడమిక్ బాడీ కూడా కాదని ఎంతమందికి తెలుసు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన సంస్థ అంతకన్నా కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వ నియామక సంస్థ మాత్రమే అని ఇక్కడ గుర్తించాలి. దానికంటూ స్వతంత్రత, స్వయం ప్రతిపత్తి ఏమీ లేవు. అలాంటి సంస్థకు దేశంలోని నీట్‌తో సహా అనేక ప్రవేశ పరీక్షలను, పోటీ పరీక్షలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ కారణంగా దేశ విద్యారంగాన్నంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి తెచ్చుకునే అధికారాల కేంద్రీకరణ విధానం. అందువల్లనే పరీక్షలలో అక్రమాలు, అవకతవకలు, అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయి. నీట్ కోచింగ్ సెంటర్స్‌ను నిర్వహిస్తున్న వారే నీట్ పేపర్ సెట్టర్స్‌గా అవతారమెత్తారంటే ఎన్టీఏ కేంద్రంగా కోచింగ్ మాఫియా ఏ స్థాయిలో బలంగా వేళ్లూనుకుందో చెప్పవచ్చు. ఈ విధమైన వేల కోట్ల రూపాయల అవినీతి వ్యాపారం సాగుతుఓంది. అధికారుల అండదండలు లేకుండా ఇది జరు9గుతందని అనుకోవడానికి లేదు. అందువల్ల ఈ ఎన్‌టిఎ స్థానంలో ప్రస్తుతం బిల్లు ఏ ర కంగా ఉంటుందో తెలియదు. పార్లమెంటులో చర్చ సాగుతున్నా సీరియస్‌నెస్ కానరావడం లేదు. బిల్లులో కేంద్రాన్ని విమర్శించడం తప్ప నిర్మాణాత్మక సూచనలు చేయడంలో విపక్ష పార్టీలు విఫలం అయ్యాయి. కావున ఎన్టీఏ ఉనికిని, దాని చుట్టూ బలంగా అల్లుకొని ఉన్న అవినీతి చక్రాన్ని బ్రద్దలు కొట్టాలి. లేదంటే కంటితుడుపు చర్యగా పేపర్ లీకేజీలో దళారి పాత్ర పోషించిన కొద్దిమంది నేరస్తులను బలి ఇవ్వడం, ఎన్టీఏలోని కొద్దిమంది అధికారులను తొలగించడం వంటి కసరత్తుగా మిగిలి పోతుంది. ఇంత ఆగ్రహం, ఆందోళన చెలరేగిన నేపథ్యంలో అసమర్థ ఎన్టీఏను రద్దుచేసి, తిరిగి రాష్ట్రాల స్థాయిలోనే మెడికల్ అడ్మిషన్స్‌కు ప్రవేశ పరీక్ష నిర్వహించాలనే డిమాండ్ ను కూడా పునఃపరిశీలించడం అవసరం. ఉమ్మడి జాబితాలోని విద్యపై రాష్ట్రాల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగ ఫెడరల్ సూత్రాలను కాలరాస్తున్న విద్యా కేంద్రీకరణ విధానానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. పేపర్ లీకేజి సమస్య అనేది నేడు కొత్తగా తలెత్తినది కాదు. గతంలో కూడా మెడికల్, ఇంజినీరింగ్, వంటి కోర్సులకు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలోనూ అక్రమాలు, అవకతవకలు, లీకేజీలు చోటుచేసుకున్నాయి. చదువులంటే మెడికల్, ఇంజినీరింగ్, కంప్యూటర్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ కోర్సులు అన్న భావన బలపడి పోయింది. జేఈఈ, నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు పొందడమే మహా యజ్ఞమైంది. మిగతావన్నీ కొరగానివిగా, అర్భకుల చదువులుగా భావించే అపోహ బలపడ్డాయి. ఇదే అదనుగా కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి. కోటళల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చేశాయి. ప్రైవేట్ రంగం విజృంభించడానికి ఇలాంటి నీట్ పరీక్షల విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. దీనికితోడు సమాజంలో నిరుద్యోగం, ఉపాధి లేమి అంతకంతకూ పెరుగుతుండడంతో పిల్లల భవిష్యత్తు యెడల అంతులేని అభద్రతాభావం తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఈ పరిస్థితులే కార్పొరేట్ విద్యకు, కోట్ల వ్యాపారానికి, కోచింగ్ సెంటర్ల మాఫియా ముఠాలకు కేంద్రాలుగా మారాయి. పిల్లల చదువులు, వారి భవిష్యత్తు పట్ల సమాజంలో ఎంతో ఆసక్తి, ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన ప్రజా ఉద్యమం ద్వారానే మన దేశ విద్యా వ్యవస్థను మార్చడం సాధ్యమవుతుంది. కొత్తగా తీసుకుని వస్తున్న బిల్లు వల్ల మంచి ఫలితాలు వస్తాయని చెప్పడానికి లేదు. లీకులకు అలవాటు పడ్డవారు ఎలాంటి శిక్షలకైనా తెగిస్తారు. కోర్టుల్లో బెయిల్ పొందడం వంటి వెసలుబాట్లను ఉపయోగించుకుంటారు. అందువల్ల సమగ్ర విద్యావిధానంపై చర్చించి, విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలకు నడుంబిగించాలి. కనీసం విపక్షాలయినా ఈ బిల్లు సందర్భంలో ప్రమాణాలపై చర్చివుంటే బాగుంటుంది.

# దేశంలో బాలల సంక్షేమం... పథకాలు.. విధానాలు



బాలలు దేశపు గొప్ప మానవసంపత్తిగా పేర్కొనవచ్చు. మౌలిక సదుపాయాలు వస్తు వనరుల అభివృద్ధి ఎంత ముఖ్యమో బాలల అభివృద్ధి కూడా అంతే ముఖ్యం. జాతీయ మానవ వనరుల అభివృద్ధికి ఉత్తమమైన మార్గం బాలలపట్ల శ్రద్ధ కనబరతుడమే. ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద బాలల జనాభా గల దేశం. అందువల్ల భారతదేశం బాలల అభివృద్ధి సంక్షేమాలకు ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో బాలల మౌలిక హక్కుల సాధనలో అనేక రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించింది. అయితే ఈ విషయంలో ఇంకా చేయవలసిన కృషి చాలా ఉంది. బాల బాలికలు అందరికీ మౌలిక అవసరాలు హక్కుల అందుబాటుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి తన నిబద్ధతను లక్ష్యసాధన ప్రయత్నాన్ని చాటిచెప్పుకుంది. బాలలు దోపిడికి ఆకృత్యాలకు దురుపయోగానికి గురయ్యా అవకాశం ఉంటుంది. అందువల్ల వారికి భౌతిక భద్రతను కల్పించడమే కాకుండా వారి ఆరోగ్యం పోషక ఆహార అవసరాలు విద్య తదితర అంశాలకు ఎంతో కృషి జరగాల్సి ఉంది. ప్రధానంగా బాలికలు సామాజిక జీవనంలోకి అన్ని స్థాయిల్లో వివక్షతను ఎదుర్కొనడం ఒక దురదృష్టకరమైన సంఘటనగా భావించాలి. అందువల్లనే బాలికల జీవనం అభివృద్ధి అవకాశాలు పెరుగుదల ప్రయత్నాలు ప్రత్యేక శ్రద్ధ అవసరమవుతుంది.

బాలల విషయంలో రాజ్యాంగ నిబంధనలు: రాజ్యాంగంలోని 14వ నిబంధన ప్రకారం భారతదేశంలో నివసించే ఏ వ్యక్తికి రాజ్యం ముందు చట్టం ముందు సమానత్వాన్ని చట్టాల ద్వారా సమాన సంరక్షణను తిరస్కరించరాదు. రాజ్యాంగంలోని 15 ( 3) నిబంధన స్త్రీలు బాలల విషయంలో ఏదైనా ప్రత్యేక ఏర్పాటు కల్పించడానికి రాజ్యానికి ఈ నిబంధనలోని ఈ అంశం అడ్డురాదు. రాజ్యాంగంలోని 45వ నిబంధన రాజ్యం శైశవ దశ నుండి బాలలందరికీ ఆరు సంవత్సరాల వయస్సు వరకు ప్రత్యేక శ్రద్ధ విద్య సదుపాయాలు అందేలా కృషి



చేయాలి. బాలల చట్టాలు: బాలలకు అనేక చట్టాలు ఉన్నాయి బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం 1986, బాల నేరస్తుల న్యాయం 2000, అక్రమ రవాణా చట్టం 1956, సంరక్షకులు పోషితుల చట్టం 1890, బాలల హక్కుల ప్రత్యేక కమిషన్ చట్టం 2005. బాలల కొరకు ప్రభుత్వ పాలసీలు: 1. ఒకటి జాతీయ బాలల విధానం 1974 బాలల సంక్షేమానికి జాతీయ విధానాన్ని ఆగస్టు 22, 1974 తేదీన రూపొందించారు. ఈ విధానం ప్రకారం రాజ్యం శిశువులు గర్భస్థ దశలో ఉన్నప్పుడు జన్మించిన తర్వాత అభివృద్ధి చెందుతున్న వివిధ దశల్లో పూర్తిస్థాయి భౌతిక మానసిక సాంఘిక అభివృద్ధి సేవలను తగినంతగా అందించాలి.

జాతీయ బాలల కార్యాచరణ ప్రణాళిక 2005: స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ 2005వ సంవత్సరంలో జాతీయ బాలల కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది . ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2002లో నిర్వహించిన బాలల ప్రత్యేక సమావేశం లక్ష్యాలను పరిగణలోకి తీసుకొని దీని రూపొందించారు. ప్రభుత్వం రూపొందించిన బాలల సంక్షేమ పథకాలు: 1 సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్): దీనిలో భాగంగా రాజీవ్ గాంధీ జాతీయ శిశు సంరక్షణ శాలల పథకాన్ని ఉద్యోగాలు ఉపాధి రంగాల్లోని మహిళల పిల్లల కోసం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక నూతన సంరక్షణ ఆలయ పథకాన్ని జనవరి మొదటి తేదీ 2006న ప్రారంభించింది. జాతీయ ఫండ్ ని స్వచ్ఛంద సంస్థలకు సమయ్ పథకంలో విలీనం చేసింది. ఉద్యోగ ఉపాధి రంగాల్లోని మహిళలు రోగగ్రస్తులైన మహిళల పిల్లల కోసం శిశు సంరక్షణ ఆలయాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేసే పథకంలో సహాయ మొత్తాన్ని ఒక్కో సంరక్షణ ఆలయానికి సంవత్సరానికి 18480 నుండి 42,384 పెంచడం జరిగింది.

సమగ్ర బాల నేరస్తుల న్యాయ సేవల కార్యక్రమం: కేంద్ర ప్రభుత్వ సాంఘిక న్యాయం సాధికారికత మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. సంక్లిష్ట పరిస్థితులు న్యాయ సంబంధ సంఘర్షణలో చిక్కుకున్న బాలలకు న్యాయ పరిష్కార సేవలు అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రపంచంలోనే భారతదేశం అతి పెద్ద బాలాల జనాభా గల దేశం అందువలనే భారతదేశం బాల అభివృద్ధి సంక్షేమాలకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. ఈ క్రమంలో బాలల మౌలిక హక్కుల సాధనలో అనేక రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించింది. అందువల్లనే బాలల జీవనం అభివృద్ధి అవకాశాల పెరుగుదల ప్రయత్నాల్లో ప్రత్యేక శ్రద్ధ బాలల వికాసానికి తోడ్పడుతుంది అనడంలో సందేహం లేదు.





పందిరి: శ్రీనివాసులు.
ఎంఏ (జాగ్రఫీ),
బీఈడీ, ఎంసీజే (జర్నలిజం),
పిజిడిసిజే (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.

## బహుముఖ ప్రజ్ఞాశాలి

# పులికంటి కృష్ణారెడ్డి



పులికంటి కృష్ణారెడ్డి (జూలై 30, 1931 – నవంబర్ 19, 2007) నటుడిగా, రచయితగా, కథకునిగా, కవిగా, రంగస్థల కళాకారునిగా, బుర్రకథ కళా కారునిగా తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారు. సాహిత్య పత్రికను స్థాపించి, సంపాదకత్వం వహించి, పత్రిక నిర్వహణ కోసం ఒక ముద్రణాలయాన్ని స్థాపించి, పత్రిక ద్వారా ఎందరో కవులకు, రచయితలకు ప్రోత్సాహం అందించిన ఘనత ఆయనది. జానపద వాఙ్మయం మీద, నాటకరంగం మీద ఆయనకు మంచి పట్టు కలిగి ఉండేవారు. 1931, జూలై 30 న చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం జక్కిదోన గ్రామంలో పులికంటి గోవిందరెడ్డి, పాపమ్మ దంపతులకు రైతు కుంటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం జక్కిదోనలోనే సాగింది. ఉన్నత పాఠశాల విద్యకోసం తిరుపతిలోని తిరుపతి దేవస్థానం హిందూ ఉన్నత పాఠశాల (నేటి ఎస్వీ ఉన్నత పాఠశాల) లో చేరారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివేటప్పుడు రైల్వే ఉద్యోగానికి ఎంపికయ్యారు. 13 సంవత్సరాల పాటు భారతీయ రైల్వేలో ఉద్యోగం చేసిన ఆయన నాటకాల మీద మక్కువతో దాన్ని వదులు కున్నారు. నాటకాలు వ్రాయడంలో, వేయడంలో ఆయన గురువు నాగేశం కాగా కవిత్వంలో ఓనమాలు నేర్పింది చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ. ఆయన దాదాపు 200 కథలు, 60 వచన కవితలు, 5 దృశ్యనాటికలు, 6 శ్రవ్యనాటికలు, పది బుర్రకథలు, 4 సంగీత రూపకాలు, జానపద శైలిలో 43 అమ్మిపదాలు, 60 లలిత గేయాలు రాసారు. రాయలసీమ జీవన వ్యథల్ని దాదాపు 200 కథలుగా వెలువరించిన ఈయన గూడుకోసం గువ్వలు, పులికంటి కథలు, పులికంటి దళిత కథలు, పులికంటి కథావాహిని సంపుటాలను తెచ్చారు. ఇతని కథలు ఇంగ్లీషు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషలలోకి అనువదించ బడ్డాయి.


ఆకాశవాణి, దూరదర్శన్ లలో ఆడిషన్ కమిటీ సభ్యుడిగా, సలహాదారునిగా కొంతకాలం వ్యవహరించారు. నటుడిగా, రచయితగా కవిగా పలుబిరుదులు, సన్మానాలు అందుకున్నారు. అగ్గిపుల్ల' నవలకు చక్రపాణి అవార్డు లభించింది. ఆయన రచనలపై పరిశోధనలు చేసి నలుగురు పీహెచ్‌డీ, ముగ్గురు ఎంఫిల్ పట్టాపొందారు. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం 2005లో ఆయనను గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. తన సాహితీ, కళారంగాల కృషికిగాను ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన ఆయన పులికంటి సాహితీ సత్కృతి సంస్థను స్థాపించి ఏటా సాహిత్య, కళా రంగాలలో విశేష కృషి చేసిన వారిని సత్కరించారు. ప్రముఖులపై వివిధ సందర్భాలలో పులికంటి రాసిన వ్యాసాలను పులికంటి హృదయ చిత్రాలు పేరుతో పుస్తకంగా తెచ్చారు. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ఏ వేదిక ఎక్కినా "రాయలసీమ చిన్నోణ్ణి రాళ్ళమద్దె బతికేవాణ్ణి – రాగాలే ఎరుగక పోయ్‌నా అనురాగానికి అందేవాణ్ణి" అంటూ గొంతెత్తి పాడి అందరి మన్ననలను అందుకున్న ప్రతిభామూర్తి పులికంటి కృష్ణారెడ్డి. తిరుపతిలో 2007 నవంబరులో జరిగిన తెలుగు భాషా బ్రహ్మోత్సవాల సందర్భంగా సన్మాన గ్రహీతల్లో కృష్ణారెడ్డి కూడా ఉన్నారు. అయితే ఆ లోపే, 2007, నవంబర్ 19 న పులికంటి కన్ను మూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

## చట్టపాలనలో పాఠాలు..

# హైడ్రా వివాదంపై హెచ్చరిక

తెలంగాణలో చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ భూముల పరిరక్షణ, నగర పరిధిలోని అక్రమ ఆక్రమణల నిరోధం లక్ష్యంగా ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థ చుట్టూ తిరుగుతున్న వివాదం ఇప్పుడు అత్యంత కీలకమైన , కీలక పరిణా మాత్మక ఘట్టానికి చేరుకుంది. హైడ్రా కమిషనర్‌గా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారి ఎ.వి. రంగనాథ్‌ను ఆ పదవి నుంచి తక్షణమే తప్పించాలని తెలంగాణ ఉన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శిని ఆదేశించడం రాష్ట్ర పరిపాలనా చరిత్రలో ఒక ప్రాముఖ్యమైన పరిణామంగా నిలిచింది. ఈ న్యాయస్థాన ఉత్తర్వులు కేవలం ఒక ఉన్నతాధికారి బదిలీకి లేదా సాధారణ స్థానచలనానికి మాత్రమే పరిమితమైన నిర్ణయం ఎంతమాత్రమూ కాదు. ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిధిలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య నిరంతరం ఉండాల్సిన అధికారాల సమతుల్యతను, ప్రజా పరిపాలనలో చట్టపాలన యొక్క అత్యున్నత ప్రాధాన్యతను పునరుద్ఘాటించే ఒక బలమైన హెచ్చరికగా దీనిని భావించవలసి ఉంటుంది.

హైదరాబాద్ మహానగరం ప్రతి ఏటా వర్షాకాలంలో ఎదుర్కొంటున్న తీవ్ర ముంపు సమస్యలకు, నాలాలు, చెరువుల ఆక్రమణలే ప్రధాన కారణమన్న నిజాన్ని ఎవరూ తిరస్కరించలేరు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం, ప్రజా ఆస్తులను పరిరక్షించడం మరియు రాబోయే తరాలకు మెరుగైన నగర జీవితాన్ని అందించడం దిశగా ఒక ప్రత్యేక అధికారిక వ్యవస్థను తీసుకురావడం వెనుక ఉన్న ప్రభుత్వ ప్రజా ప్రయోజన ఉద్దేశం ఎంతో గొప్పదే కావచ్చు. అయితే ఎంతటి ఉన్నతమైన ఆశయమైనప్పటికీ, దాన్ని సాధించే క్రమంలో ప్రభుత్వం అనుసరించే మార్గం పూర్తి స్థాయిలో చట్టబద్ధంగా, పారదర్శకంగా, సహజ న్యాయసూత్రాలకు లోబడి ఉండాలన్నది ప్రజాస్వామిక వ్యవస్థ యొక్క ప్రాథమిక సిద్ధాంతం. న్యాయస్థానాల తుది ఆదేశాలు లేదా నిలిపివేత ఉత్తర్వులు అమలులో ఉన్న స్థలాలలో అధికారుల అతి ఉత్సాహం లేదా ఏకపక్ష కూల్చివేత చర్యలు చట్టవ్యవస్థ పునాదులకే సవాలుగా మారతాయి. పదుల సంఖ్యలో కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలై, బాధితుల నుంచి నిరసనలు వ్యక్తమైనప్పుడు, న్యాయస్థానం స్వయంగా జోక్యం చేసుకుని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం చట్టపరంగా అనివార్యమైన చర్యగా స్పష్టమవుతోంది.

ఈ తీర్పును కేవలం ప్రభుత్వానికి ఎదురైన ఒక వైఫల్యంగా లేదా ఒక నిరోధకంగా మాత్రమే పరిగణించడం సరైన విధానం కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని నియంత్రణలు, సమతుల్యతల సూత్రం ఎంత సమర్థవంతంగా పనిచేస్తోందనడానికి ఇది ఒక గొప్ప నిదర్శనం. ప్రజల ద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వానికి లేదా కార్యనిర్వాహక వ్యవస్థకు విధానపరమైన నిర్ణయాలు తీసుకునే పరిపూర్ణ అధికారం ఖచ్చితంగా ఉంటుంది. కానీ ఆ నిర్ణయాల అమలు అనేది రాజ్యాంగం సాధారణ పౌరులకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులను, ముందస్తు నోటీసులు జారీ చేసే చట్టపరమైన విధివిధానాలను ఉల్లంఘించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదు. చెరువుల రక్షణ పేరిట సామాన్య పౌరులు, నివాసితులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆందోళనలను, భయాందోళనలను, న్యాయస్థానాలు లేవనెత్తిన సాంకేతిక అభ్యంతరాలను లోతుగా పరిశీలించి సరిదిద్దుకోవాల్సిన బాధ్యత పరిపాలక ప్రభుత్వాలపై ఉంటుంది.?సంస్థకు అవసరమైన శాసనపరమైన స్పష్టత లేకపోవడం, సమగ్రమైన అధికారాల పరిమితులను ముందే చట్టబద్ధంగా నిర్దేశించకపోవడం వంటి సాంకేతిక అంశాలు అధికారుల నిర్ణయాలపై మరియు వారి రోజువారీ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడు దానికి పక్కా చట్టబద్ధమైన పునాది కల్పించడం, పారదర్శకమైన విధివిధానాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం అత్యంత ముఖ్యమైన విషయం. ఇటువంటి ప్రాథమిక లోపాలు ఉన్నప్పుడు కార్యనిర్వాహక వర్గం తీసుకునే వేగవంతమైన మరియు తీవ్రమైన నిర్ణయాలు చివరకు సంక్లిష్టమైన న్యాయపరమైన చిక్కుల్లో పడతాయి. తత్ఫలితంగా, ప్రభుత్వం సాధించాలనుకున్న అసలు ప్రజా ప్రయోజనం నెరవేరక పోగా, పరిపాలనాపరమైన చిక్కులు పెరిగి ప్రభుత్వ విశ్వసనీయతకు భంగం వాటిల్లే ప్రమాదం ఏర్పడుతుంది.

ఈ పరిణామం నుంచి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు మొత్తం పరిపాలనా యంత్రాంగం నేర్చుకోవాల్సిన పాఠాలు ఎంతో ముఖ్యం. న్యాయస్థానం ఇచ్చిన స్పష్టమైన ఉత్తర్వులను సంపూర్ణంగా గౌరవిస్తూ, బాధ్యతలను నిర్వర్తించడానికి తగిన అనుభవం మరియు నిబంధనలకు తగిన అర్హతలు ఉన్న మరొక ఉన్నతాధికారిని నియమించడం ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యం. అదే సమయంలో, ఈ వ్యవస్థ యొక్క చట్టబద్ధతపై ప్రజల్లో లేదా కోర్టులలో ఉత్పన్నమవుతున్న అనేక సందేహాలకు సమాధానంగా, సమగ్రమైన మార్గదర్శకాలను వెంటనే బహిరంగంగా విడుదల చేయాలి. ప్రకృతి వనరుల రక్షణ ఎంత ముఖ్యమో, సామాన్య పౌరుల ఆస్తులకు, హక్కులకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించడం కూడా అంతే ప్రధానమైన అంశం.

?ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ఒక్క అధికారిక వ్యవస్థా లేదా ప్రభుత్వ యంత్రాంగమూ చట్టానికి అతీతం కాదన్న సత్యాన్ని ఈ తీర్పు మరొకసారి గుర్తుచేసింది. రాజకీయాభిప్రాయాలు, విమర్శలు ఎన్నున్నప్పటికీ, కోర్టు తీర్పుల అంతరార్థం పరిపాలనను సంపూర్ణంగా చట్టబద్ధమైన చట్రంలోకి తీసుకురావడమే. ఈ నిర్ణయాన్ని ఒక ప్రతిబంధకంగా భావించకుండా, చట్టపాలనకు పెద్దపీట వేస్తూ సంస్థాగత సంస్కరణలు చేపట్టడానికి, సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేయడానికి ప్రభుత్వం దీనిని ఒక నూతన అవకాశంగా మలుచుకోవాలి. ఆక్రమణలపై ప్రభుత్వం చేసే పోరాటం సంపూర్ణంగా చట్టబద్ధమైన మార్గంలో సాగినప్పుడే ఆ వ్యవస్థకు పరిపూర్ణ ప్రజామోదం న్యాయసమ్మతి లభిస్తాయి.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



ప్రభాతవేళ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 30-7-2026

# జోరువానలో సైతం ఆగని గిరిప్రదక్షిణ..





- కొండగట్టులో మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ ప్రత్యేకపూజలు
- వర్షాలు సమృద్ధిగా కురవాలని అంజన్నకు పూజలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రణవ్

**జమ్మికుంట, జూలై 29 (సింగిడి):** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,రైతులకు ఎల్ నీ నో నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, నియోజవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కొండగట్టు అంజన్నను వేడుకున్నారు. బుధవారం రోజున కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కొండగట్టు గిరిప్రదక్షణలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,మున్నూరు కాపు కార్పొరేషన్ అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ హాజరయ్యారు. వర్షం సైతం లెక్కచేయకుండా,గిరి ప్రదక్షణ రోజే భారీవర్షం పడడంతో భక్తులు,కార్యకర్తలు ఆంజనేయ స్వామి అనుగ్రహం కలిగిందని,ఆ స్వామి నామస్మరణతో ప్రదక్షణ పూర్తిచేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అంజన్న అనుగ్రహం ప్రజలందరిపై,రైతులపై ఉండి, రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,పాడి పంటలతో హుజూరాబాద్ నియోజకవర్గం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నీనోపై వాతావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే కౌశిక్ రెడ్డి మాత్రం కరువు కాంగ్రెస్ తెచ్చిందని మాట్లాడడం కౌశిక్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని,తానే శాస్త్రవేత్తలాగా మాట్లాడడం సిగ్గు చేటని,ప్రజలను ఇబ్బంది పెట్టేపనుల్లో బిఆర్ఎస్ నాయకులు మొదట ఉంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథనిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



- మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, జూలై 29 (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం మంథని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించిందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు కృషి చేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. బుధవారం మంథని ప్రభుత్వ ఆస్పత్రికి తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ద్వారా ఇటీవల నియమితులైన గైనకాలజిస్ట్ డా. మామిడిపల్లి స్రవంతి, అనస్థీషియా స్పెషలిస్ట్ డా. గుంట మౌనిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంథని ప్రభుత్వ ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. టీవీ రాజశేఖర్ రెడ్డి మంత్రికి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ముఖ్యంగా మాతా–శిశు వైద్య సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రసూతి సేవల కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని పరిసర గ్రామాల నుంచి వచ్చే గర్భిణుల కేసులను ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేయకుండా స్థానికంగానే వైద్య సేవలు అందించేలా చూడాలని, సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులకు సూచించారు. అలాగే ఇటీవల నియమితులైన డెంటల్ స్పెషలిస్ట్ డా. పూర్ణిమ అందిస్తున్న దంత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఆస్పత్రి నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని వైద్యులకు సూచించారు.

## భూ కబ్జా ఆరోపణలు అవాస్తవం

- రాజకీయ కక్షతో నాపై తప్పుడు ఆరోపణలు
- బీఎస్పీ నాయకుడు పేగ నరేష్



**గోదావరిఖని, జూలై 29(సింగిడి):** సుందిళ్ల గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకుడు పేగ నరేష్ తనపై వస్తున్న భూ కబ్జా ఆరోపణలను ఖండించారు. కొందరు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రజకులకు రెండు ఎకరాల భూమి ఇచ్చినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని, తాను కేవలం రెండు గుంటల భూమిని మాత్రమే బట్టలు ఉతికేందుకు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే, నరసింహనగర్‌లో పేద కుటుంబాలు నివాసం ఏర్పరుచుకునేందుకు 20 సంవత్సరాల క్రితం తన భూమిలో గుడిసెలు వేసుకునేందుకు అనుమతించానని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గతంలో పోలీస్ స్టేషన్‌లో కూడా లిఖితపూర్వకంగా తెలిపినట్లు వెల్లడించారు. తన భూమిలో నుంచి రోడ్డు వేయడాన్ని అడ్డుకున్నందుకే కొందరు నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తన భూమిని స్వాధీనం చేసుకునేందుకే కుట్ర జరుగుతోందని ఆరోపించిన ఆయన, గ్రామ ప్రజలు వాస్తవాలను గమనించి నిజానిజాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

## సన్నబియ్యం పంపిణీపై కఠినచర్యలు

### అదనపు రెవెన్యూ కలెక్టర్ బి. శ్రీరాములు



**పెద్దపల్లి, జూలై 29 (సింగిడి):** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం అర్హులైన బీపీఎల్ కుటుంబాలు, విద్యాసంస్థలకు మాత్రమే చేరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశంలో ఆయన బియ్యం పంపిణీ, ఈ కె వైసి ప్రక్రియ, అక్రమాల నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1 నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, ఆహార భద్రతా కార్డులోని ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున, అంత్యోదయ కార్డులకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డులకు 10 కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. జిల్లాలోని 410 చౌక ధరల దుకాణాల ద్వారా 7,17,898 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. బియ్యం పంపిణీలో బ్లాక్ మార్కెటింగ్, రీసైక్లింగ్ వంటి అక్రమాలకు తావులేకుండా నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మంది లబ్ధిదారులను చేర్చినట్లు వెల్లడించారు. ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు మూడు నెలల కోటా కింద జిల్లాకు 13,645.968 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు తెలిపారు.

## భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డీసీపీ రామ్ రెడ్డి



**గోదావరిఖని, జూలై 29 (సింగిడి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. వర్షాల కారణంగా రోడ్లపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. విపత్కర పరిస్థితుల్లో సహాయం కోసం డయల్-100 లేదా స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## జోరు వానలో సైతం ఆగని నిత్య అన్నదానం

### అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అభినందనీయం



**జమ్మికుంట, జూలై 29 (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో నిర్విరామంగా గత నాలుగు సంవత్సరాల నుండి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ప్రతిరోజు ఉదయం 11 గంటలకు సుమారు 200 మందికి ప్రతిరోజు అన్నదానం చేస్తూ ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు. దాతల సహకారంతో నిర్విరామంగా నాలుగు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఎడతెరపి లేకుండా కురుస్తున్న జోరు వానలో సైతం పేదలకు కడుపు నింపాలని సంకల్పంతో వర్షం పడుతున్నప్పటికీ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు సుమారు 15 మంది పేదలకు భోజనాలు అందించారు. జోరు వానలో సైతం అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు చేసిన సేవకు పట్టణ ప్రజల నుండి ప్రశంసలు లభిస్తున్నాయి.

# ప్రతిక్షణం.. ప్రజాసేవలో ప్రశాంత్‌కుమార్

- వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్
- కౌన్సిలర్లతో కలిసి కల్వర్టుల, డ్రైనేజీల పరిశీలన
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట, జూలై 29 (సింగిడి):** ప్రతిక్షణం ప్రజాసేవలో జోరు వానను సైతం లెక్కచేయకుండా లోతట్టు ప్రాంతాలతో పాటు డ్రైనేజీలను పరిశీలిస్తూ మున్సిపల్ కౌన్సిలర్ల సమన్వయంతో ముందుకు వెళు‌తున్నారు చైర్మన్ ప్రశాంత్ కుమార్. గత 24 గంటలుగా జమ్మికుంట పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డ్ కాలనీ అంబేద్కర్ కాలనీ కొత్తపల్లిలో కాలువలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ప్రత్యేక పర్యవేక్షణలో జెసిబి సహాయంతో వాటిని తొలగించారు. 30 వార్డులలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు అధికారులు స్థానిక కౌన్సిలర్లు అందుబాటులో ఉండాలని చైర్మన్ ప్రశాంత్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు సురక్షితమైన ప్రదేశాలకు తరలి వెళ్లాలని సూచించారు. స్థానికంగా ఉన్న కౌన్సిలర్లు ఎప్పటికప్పుడు ప్రజల వద్ద నుండి సమాచారాన్ని సేకరిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రత్యక్షంగా పరోక్షంగా తాను అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న నేరుగా తనకు ఫోన్ చేసి తెలియజేయాలని వెంటనే స్పందించి తక్షణ చర్యలు అందజేస్తానని తెలిపారు.



# భగత్‌నగర్ డెకాయిటీ కేసు ఛేదించిన పోలీసులు

- బాధితుడి అల్లుడు, మనుమడే కుట్ర సూత్రధారులు
- మీరట్‌కు చెందిన ముగ్గురు అరెస్ట్
- నగదు, బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం



**కరీంనగర్, జులై 29(సింగిడి):** నగరంలోని భగత్‌నగర్‌లో ఇటీవల జరిగిన సంచలన ఇంటి దోపిడీ (డెకాయిటీ) కేసును కరీంనగర్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 2.09 లక్షల నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. భగత్‌నగర్‌కు చెందిన ఎం.డి. అజ్మత్ అలీ నివాసంలో అర్ధరాత్రి సమయంలో దుండగులు నకిలీ తుపాకులు, కత్తులతో చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించి, వారి చేతులు, కాళ్లు కట్టేసి నగదు, బంగారం, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు ఘటనాస్థలం పరిసరాలతో పాటు నిందితులు ప్రయాణించిన మార్గాల్లోని సీసీటీవీ దృశ్యాలను, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితులు మీరట్‌కు చెందిన వారిగా గుర్తించారు. ప్రత్యేక బృందాలు మీరట్‌కు వెళ్లి స్థానిక పోలీసుల సహకారంతో గాలింపు చేపట్టి, రైల్వే స్టేషన్‌కు పారిపోతున్న ముగ్గురు నిందితులను జూలై 29న అదుపులోకి తీసుకున్నాయి. అరెస్టయిన నిందితులు సల్మాన్ అలియాస్ భూరే అలియాస్ యాదవ్ (22), సల్మాన్ అలియాస్ విమాన్ (22), మొహమ్మద్ హాసీన్ (19). వీరి వద్ద నుంచి మొత్తం రూ. 2,09,000 నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో బాధితుడి అల్లుడు రజావుద్దీన్ (ఏ-1), మనుమడు అజీమ్ రజా (ఏ-2) ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారులుగా పోలీసులు గుర్తించారు. కుటుంబ విభేదాలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో బాధితుడి ఇంట్లో ఉన్న నగదు, ఆభరణాలపై అవగాహన పెంచుకున్న రజావుద్దీన్ తన కుమారుడు అజీమ్ రజా, మీరట్‌కు చెందిన మరో ముగ్గురితో కలిసి పథకం రచించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నెల 20న మీరట్ నుంచి రామగుండానికి చేరుకుని, 21వ తేదీ అర్ధరాత్రి దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. అరెస్టయిన ముగ్గురు నిందితులను ట్రాన్సిట్ వారెంట్‌పై కరీంనగర్‌కు తరలిస్తున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితులు రజావుద్దీన్, అజీమ్ రజాతో పాటు ఇతర నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయి.

# గురుపౌర్ణమి సందర్భంగా జగదీశ్వర శర్మకు సన్మానం

- గురువుల రుణం తీర్చుకోలేనిది
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జూలై 29 (సింగిడి):** గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని వీణవంక బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఇట్టి వేడుక లకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రముఖ వేద పండితులు, ఆధ్యాత్మిక గురువు బ్రహ్మర్షి గుడా జధీశ్వర శర్మ ను ఘనంగా సన్మానించి, పాద ప్రణామం చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గురువుల గొప్పతనాన్ని, సమాజంలో వారి ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు. భారతీయ సనాతన సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం గురువులదేనని, వారు సమాజానికి దిశానిర్దేశం చేస్తారని గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. "గురువుల ద్వారా మనం పొందే విజ్ఞానం, సంస్కారం అమూల్యమైనవని ,గురువులు మన జీవితానికి అందించే మార్గదర్శకత్వం మరువలేనిది. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదన్నారు. సనాతన ధర్మాన్ని, వేద విద్యలను భావితరాలకు అందిస్తూ సమాజంలో నైతిక విలువలను పెంపొందించడంలో వేద పండితుల పాత్ర ఎనలేనిదని ప్రశంసించారు. బ్రహ్మర్షి గుడా జధీశ్వర శర్మ వంటి మహనీయుల ఆశీస్సులు సమాజానికి శ్రీరామరక్ష అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వీణవంక బిజెపి నేతలు సి హెచ్ నరసింహ రాజు, పెద్ది మల్ల రెడ్డి ,ముత్యాల రవీందర్ కొమ్మటి శ్రీనివాస్ రెడ్డి ,తాళ్లపల్లి నాగరాజు, ఉడుత కుమార్, అప్పని కొమురయ్య, పుప్పాల రఘు, చర్ల రాజు, దాసరి భాస్కర్, అశోక్ ,సంతోష్,బాపన , దాట్ల వీరస్వామి అడిచర్ల రాజు, హరికృష్ణ లతోపాటు ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ బుద్ధ మహేందర్ గుప్త, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, జిల్లా ధార్మిక సెల్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గురుపౌర్ణమి ఉత్సవాలు



**గోదావరిఖని, జూలై 29(సింగిడి):** రామగుండం ఆర్జీ-1 సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని శ్రీ దుర్గామాత ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా శాకంబరి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పుష్పాలతో శాకంబరి దేవి స్వరూపంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. ఈ శాకంబరి ఉత్సవాల్లో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లు విజయలక్ష్మి, సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్, నిర్మల కిరణ్ రాజ్ కుమార్, రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, రెస్క్యూ విభాగం జీఎం సతీమణి వాణి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ-2కు చెందిన వనజ వెంకటయ్య, శ్రీరాంపూర్ జీఎం సతీమణి ఉమా శ్రీనివాస్, ఆలయ కమిటీ కార్యదర్శి కె.డి.యన్. వరప్రసాద్ విజయ, ఆలయ కమిటీ సభ్యులు అంజలి, నీరజ, స్వరూప, సునీత, పద్మ, శ్రీదేవితో పాటు సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని పలువురు ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ట్రాక్టర్ బోల్తా.. రైతు మృతి



**జమ్మికుంట, జూలై 29 (సింగిడి):** వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న తరుణంలో ఓ రైతు ట్రాక్టర్ బోల్తాపడడంతో దాని కింద పడి మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీలో నివాసం ఉంటున్న అరకాల కుమారస్వామి(50) అనే రైతు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడటంతో మృతి చెందాడు. కమలాపూర్ మండలంలోని బీం పల్లి గ్రామానికి చెందిన అరకాల వీర కుమారస్వామి గత కొద్ది సంవత్సరాలుగా జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీలో సొంత నివాసం కట్టుకొని జీవిస్తున్నాడు. బుధవారం భీంపల్లి లో తన పొలం పనులు చూసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా అంకుసాపూర్ కన్నూర్ రోడ్డు మధ్య ఉన్న కెనాల్ వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు భార్య ఉన్నారు.


## ఉద్యోగుల భద్రతే సింగరేణి ప్రథమ ప్రాధాన్యం

### జీఎం లలిత్ కుమార్



**గోదావరిఖని, జూలై 29(సింగిడి):** కార్మికులు, స్థానిక ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని ఆర్ జి వన్ జీఎం డి. లలిత్ కుమార్ అన్నారు. రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే-2ఏ మోరి వద్ద భారీ వర్షాల కారణంగా రహదారిపైకి వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని పరిశీలించిన జియం ఉద్యోగులు, కార్మికులు, స్థానిక ప్రజల భద్రత దృష్ట్యా జీడీకే మోరి మార్గాన్ని వినియోగించవద్దని సూచించారు. గంగానగర్ లేదా జీడీకే-5 ఇంక్లైన్ మోరి ద్వారా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని తెలిపారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పరిస్థితిని సివిల్, సెక్యూరిటీ విభాగాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని వెల్లడించారు. ఆయన వెంట ఎస్‌వోటూ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) కేడీయన్ వరప్రసాద్,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఉన్నారు.

## కొండగట్టు గిరి ప్రదక్షిణలో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, జూలై 29 (సింగిడి) :** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కొండగట్టులో రాష్ట్ర మంత్రులు ఏర్పాటు చేసిన గిరి ప్రదక్షణలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబుతో కలిసి పాల్గొన్న నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పంటలు బాగా పండాలని త్రాగునీటి సాగునీటి సమస్య లేకుండా ప్రజలు రాష్ట్రం సస్యశ్యా మలంగా ఉండాలని సంకల్పంతో మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కొండగట్టులో గిరి ప్రదక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ బాబుతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
30-7-2026

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జులై 29 (సింగిడి):** నియోజక వర్గంలోని పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పక్కా ఇల్లు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి లు కోరారు. వనపర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిగా గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పక్కా ఇల్లు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై కూడా నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారులను వెంటనే గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారి వివరాలను సేకరించి నిజంగా ఇల్లు అవసరమైన అర్హులైన పేదలకు ఆ ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇప్పటికే గుర్తించిన 287 గుడిసెలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గుడిసెలను పూర్తి స్థాయిలో గుర్తించి జాబితాను సిద్ధం చేయాలని, ఈ ప్రక్రియతో పాటు పెండింగ్ అంశాలన్నింటినీ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు పరిమితులకు లోబడే ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ విటోబా, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురువు సేవకు దక్కిన గౌరవం!

- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా దుస్స సుధాకర్
- అంకితభావం.. వృత్తి నిబద్ధతకు పట్టం
- వ్యాస పౌర్ణిమ వేడుకల్లో ఘన సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (సింగిడి):** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం దక్కింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి ఘోరీ మండలం చెంచుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుస్స సుధాకర్ 2026 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. గురు పౌర్ణిమ, వ్యాస పౌర్ణిమ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ సీతారామచంద్ర దేవాలయంలో ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో దుస్స సుధాకర్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ధార్మిక సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు కర్ర జైపాల్ రెడ్డి, కో–కన్వీనర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పాటు విద్యాబోధనలో అంకితభావం, వృత్తి నిబద్ధతతో దుస్స సుధాకర్ సేవలందిస్తున్నారని ధార్మిక సేవా సంస్థ ప్రతినిధులు కొనియాడారు. దుస్స సుధాకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల ఎంఈఓ ఎస్. రాజు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్, జిల్లా రాష్ట్ర బాధ్యులు కామిడి సతీష్ రెడ్డి, సూదం సాంబమూర్తి, కుసుమ వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలిపారు.

## బూరుగడ్డ జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు



**హుజుర్నగర్, జూలై 29(సింగిడి):** హుజుర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మాట్లాడుతూ, పాఠశాల భవనం నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర టీపీజీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కోఆపరేటివ్ చైర్మన్ ఈడుపుగంటి సుబ్బారావు, రాష్ట్ర పెరిక సంఘం చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, కోఆపరేటివ్ చైర్మన్ మేకపోతు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# కాంగ్రెస్ ఓట్లను తొలగించేందుకు బిజెపి బీఆర్ఎస్ కుట్ర

- డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జులై 29 (సింగిడి):** కాంగ్రెస్ పార్టీ ఓట్లను తొలగించేందుకు బీఆర్ఎస్, బిజెపి పార్టీలు కుట్ర చేస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనా రెడ్డి ఆరోపించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఎల్ఎ–2 లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివసేనా రెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల సర్వే ప్రక్రియలో సమయం తక్కువగా ఉన్నందున ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించాలని బిఎల్ఎ–2 ప్రతినిధులకు సూచించారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టేందుకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న బిఎల్ఏ –2, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమీక్షిస్తూ ముందుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నికార్సైనా ఎస్సీ, ఎస్టీ, బిసి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ఐక్యతగా పనిచేసినప్పుడే పార్టీ గెలుపుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న బిఎల్ఏ –2 లు, ఇంచార్జ్ లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సమయం లేనందున పార్టీలో ఉన్న సీనియర్ నాయకులతో సమన్వయం చేసుకొని సర్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్, శరవంద, పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, వనపర్తి మండల అధ్యక్షుడు నక్క రవి కిరణ్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కును అందజేసిన సీపీ



**హన్మకొండ, జూలై29 (సింగిడి):** దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీనివాస్ రెడ్డి గత ఏడాది క్రితం అకాల మృతిచెందాడు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర పోలీస్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వరంగల్ సీపీ ఎన్. శ్వేతా ఐపీఎస్ బుధ వారం సీపీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి సతీమణికి రూ 5 లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

78 రోజుల్లో రూ.13.17 లక్షల ఆదాయం



**హుజుర్నగర్, జూలై 29 (సింగిడి):** సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులందరికీ ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు రాలేదు..

- వర్షాలు పడట్లేదని సాగు చేయొద్దని రైతులను కాంగ్రెస్ భయపెట్టింది
- వర్షం పడకపోయినా జూరాలకు రోజు 5000 క్యూసెక్కుల నీళ్లు వస్తాయి
- నీళ్ల కోసం ఎందాకైనా వెళ్తాం రైతులకు బాసటగా నిలబడతాం
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**అమరచింత, జూలై 29 (సింగిడి):** సాగునీటి పై కాంగ్రెస్ మంత్రులకు కనీస అవగాహన లేదని మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిట్టెం రామ్మోహన్ రెడ్డిల తో స్థానిక మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాలేశ్వరం నుండి నీళ్లు ఇవ్వొద్దని కాంగ్రెస్ కుట్ల పని ఉందని కాళేశ్వరం నుండి నీలి ఇస్తే కెసిఆర్ కు పేరు వస్తుందని ఉద్దేశంతో నీళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. వర్షాలు రావట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వరి సాగు చేయొద్దని ఆరుతడి పంటలు వేసుకోవాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. నీళ్ల వాడకం పై మంత్రులకు స్పష్టత లేదన్నారు. వర్షాలు పడక పోయినా ఆల్మట్టి నారాయణపూర్ యెట్లా నిండాయో చూడాలన్నారు. వర్షాలు లేకున్నా ఎగువ నుండి జూరాలకు రోజు ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు వస్తాయని అన్నారు. తుంగభద్ర కు 20 రోజులుగా వరద ఆలస్యంగా వస్తుంది ఇది 100 రికార్డు చూస్తే తెలుస్తుంది అన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే 70 టీఎంసీల నీళ్లు నిలువ చేసుకునే వాళ్ళమని అన్నారు పాలమూరు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వరగబెట్టింది ఏంటని ప్రశ్నించారు. నింపుకోవాలి కదా ఆ సోయి ఈ కాంగ్రెస్ నాయకులకు లేదని మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మేము ఆందోళన చేస్తాం అనగానే కాంగ్రెస్ మంత్రులు నాయకులు నీళ్ల విడుదల చేశారని ఆరోపించారు. అధికారులకు నిన్న ఉదయం ఒక సమాచారం రాత్రికి ఇంకో సమాచారం ఇచ్చారని ఆరోపించారు మూడు రోజుల నుండి వరద వస్తే ఏం చేశారని ప్రశ్నించారు. అన్ని ఎత్తిపోతల పథకాల ఆపకుండా రిజర్వాయర్లు నింపాలని డిమాండ్ చేశారు. సాగునీటి సరఫరా లో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ధర్నా ధర్నా చేస్తా అంటే అధికారులు ప్రజాప్రతితులు కనీసం టెంకాయ కొట్ట కుండా లష్కర్లతో ఎడమ కాలువ గేట్లు తెరిచారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నీళ్లకు రైతుల ఎదురుచూపు చూడాల్సి వస్తుందని ఆరోపిం చారు. వర్షాలు వచ్చినా గత ఏడాదిలో కాపు హాలిడే ప్రకటించారని ఇది కాంగ్రెస్ పరిపాలన అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీళ్ల కోసం కొట్లాడవలసి వస్తుందన్నారు. అన్ని ఎత్తిపోతల పథకాలు ఆపకుండా రిజర్వాయర్లు నింపాలని మూడు రోజుల నుండి వరద వస్తే ఏం చేశారని ప్రశ్నించారు. రాజకీయాలు బందు చేసి పాలమూరు రైతాంగం బాగు కోసం పనిచేయాలని హితవు పలికారు. గత ఏడాది 65 టీఎంసీల నీళ్లు తక్కువగా వాడుకున్నామని అన్నారు. గత సంవత్సరం 42 రోజుల తర్వాత పంపులు ఆన్ చేశారని ప్రస్తుతం కోయిల్ సాగర్ నిప్పు లిఫ్టు పంపు ఒకటి ఆన్ చేశారని ఇది సరైన పద్ధతి కాదని జూరాల కింద ఉన్న అన్ని రిజర్వాయర్లు పంపవు లిఫ్టకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రజలకు నీళ్లతో తప్ప మరేమీ పనిలేదని అన్ని ఎత్తిపోతల పథకాలు ఆపకుండగా రిజర్వాయర్లు నింపాలని డిమాండ్ చేశారు. సీజన్ ప్రారంభమైన రైతులకు సాగునీటికి కటకట తప్పలేదని నీటి విడుదలపై స్పష్టత లేకపోవడం సిగ్గుచేటన్నారు. సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మోహన్ గౌడ్ పలుస రమేష్ గౌడ్ మాజీ జడ్పిటిసి విశ్వేశ్వర్, ప్రశాంత్, వీరేశలింగం, లక్ష్మీకాంత్ రెడ్డి, మంద రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, జులై 29 (సింగిడి):** ఎల్ నినో దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే రైతులు ఆరు తడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్, చందంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా భూగర్భ జలాలు పెరిగే అవకాశం లేదని, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు తాగునీటిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని, సక్రమ నీటి సరఫరా తోపాటు, ప్రస్తుతం ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేలా చూడాలని ఆదేశించారు. వి బి జి రామ్ జీ కింద గ్రామాల వారిగా అవసరమైన అన్ని పనులను చేపట్టాలని, జలసిరి కింద నీటి సంరక్షణ నిర్మాణాలు, కమ్యూనిటీ సోక్ పిట్స్ చేపట్టాలన్నారు. వి–బి జి రాం –జీ కింద అన్ని గ్రామపంచాయతీలలో పనులు ఉండేలా చూడాలని చెప్పారు. ఊట కుంటలు, చెరువులలో పూడికతీత, గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నిర్మాణం, అంగన్వాడీ నిర్మాణం, సోక్ పిట్లు, సోలార్ లైట్ల వంటి పనులకు అంచనాలు రూపొందించి మంజూరు ఇవ్వాలని ఆదేదించారు. ప్రతి గ్రామపంచాయతీలో అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా మండలంలో వివిధ గ్రామాలలో వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను పునరుద్ధరించాలని, అంగన్వాడీ పనులు, గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండలంలో రెండవ విడత మంజూరైన ఇళ్ల నిర్మాణానికి గుడిసెల పరిశీలన కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి చెల్లింపులు ఆపవద్దని, అలాగే పెండింగ్లో ఉన్న పనులను కొనసాగించాలని అన్నారు. గువ్వలగుట్టలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు పై శ్రద్ధ తీసుకోవాలని ఆర్డిఓ పద్మప్రియను కలెక్టర్ ఆదేశించారు. దేవరకొండ ఆర్ డి ఓ బి పద్మప్రియ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబండగూడెం సాయిమందిరంలో

## గురుపౌర్ణమి వైభవం



**కోదాడ, జూలై 29(సింగిడి):** కోదాడ మండలంలోని నల్లబండగూడెం రామాపురం క్రాస్‌రోడ్డులోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ––ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఆలయం ఉండటంతో రెండు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి, సామినేని ప్రమీల, మండల పార్టీ అధ్యక్షుడు శరభేశ్వరరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్త గురవయ్య, అర్చకుడు సాయిశర్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

- సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 29 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రొడా మేస్త్రి నగర్ లో రూ. 31 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సుభాష్ చంద్రబోస్ నగర్–– "ఏ"లో సుమారు రూ. 62 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగస్టు 10న పటాన్చెరులో బోనాల పండుగ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జూలై 29 (సింగిడి):** ఆషాడమాసంలో నిర్వహించే బోనాలను పటాన్చెరు పట్టణంలో ఆగస్టు 10వ తేదీ సోమవారం నిర్వహించేందుకు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై బుధవారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో.. ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పురోహితులు, ప్రజలు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
అంతర్జాతీయ పులుల దినోత్సవం
సందర్భంగా కాకతీయ జూ పార్కులో అవగాహన




**హనుమకొండ, జూలై 29(సింగిడి):** పర్యావరణ సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ కోసం వన్యప్రాణులను కాపాడుకోవడం అత్యంత అవసరమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని కాకతీయ జూ పార్కులో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ పులుల దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి ముకుంద రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పులి వన్యప్రాణుల్లో అత్యంత కీలకమైన జాతి అని, అడవుల పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో పులుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఒకప్పుడు పులుల వేట విస్తృతంగా జరిగేదని, అటవీశాఖ చేపట్టిన కఠిన చర్యలతో అక్రమ వేట గణనీయంగా తగ్గి, దేశంలో పులుల సంఖ్య క్రమంగా క్రమంగా పెరిగిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దేశంలో చిరుతల సంఖ్య తగ్గిపోవడంతో వాటిని ఇతర ఖండాల నుంచి తీసుకొస్తున్నారని తెలిపారు. తెలంగాణలోని కవ్వాల్ పులులఅభయారణ్యంలో ప్రస్తుతం ఒక్క పులి కూడా లేకపోవడం ఆందోళనకరమని, అదే సమయంలో సమీపంలోని మహారాష్ట్ర తడోబాఅభయారణ్యంలో పులుల సంఖ్య గణనీయంగా ఉందని ఆమె వివరించారు. అడవులు, వన్యప్రాణులు అంతరించిపోకుండా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని, వాటి పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీశాఖ అధికారి ముకుంద రెడ్డి మాట్లాడుతూ, అంతరించిపోతున్న పులులతో పాటు ఇతర వన్యప్రాణులను సంరక్షించడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు. వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయని, వాటి నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం అవసరమని తెలిపారు. భావితరాలకు ప్రకృతి సంపదను అందించాలంటే విద్యార్థులు వన్యప్రాణుల సంరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణపై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్నిపురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వోలు మయూరి, శిరీష, శ్రీనివాస్, ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ ప్రతినిధి శ్యామ్ సుందర్, వివిధ పాఠశాలల విద్యార్థులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వారానికి ఒక్కసారి ..!

## భీముడిలాంటి బలం

ఈ కూర మేక లేదా గొర్రె పేగులతో బోటి కూరను అద్భుతంగా తయారు చేస్తారు.. తరతరాలుగా మన పెద్దలు ఆరోగ్యం కోసం దీనిని తమ ఆహారంలో భాగంగా చేసుకున్నారు. బోటి కూరను క్రమం తప్పకుండా లేదా.. వారానికి ఒకసారి ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరం దృఢంగా మారుతుంది.. భీముడిలాంటి బలాన్ని పొందవచ్చని పెద్దలు చెబుతుంటారు.



**పోషకాల గని బోటి కూర:**

బోటి కూరలో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ప్రోటీన్, ఐరన్, విటమిన్ బి12 అధిక మొత్తంలో లభిస్తాయి. వీటితో పాటు విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె, ఫైబర్ కూడా బోటి కూరలో ఉంటాయి. మటన్, మటన్ మరాగ్, మటన్ పాయా సూప్ వంటి వంటకాలతో పాటు బోటి కూర కూడా తనకంటూ ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుంది. అందుకే.. నాన్ వెజ్ ప్రియులు బోటి కూరను ఇష్టంగా తింటారు.

**కండరాల వృద్ధి – రోగనిరోధక శక్తి:**

బోటి కూర ప్రోటీన్‌కు అద్భుతమైన మూలం. మన శరీర కండరాల వృద్ధికి ప్రోటీన్ అత్యవసరం. కండరాలను బలంగా ఉంచడమే కాకుండా, శరీరంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. రోజువారీ ప్రోటీన్ అవసరాలను తీర్చడానికి బోటి కూర ఒక సమర్థవంతమైన మార్గం. అంతేకాకుండా, ఇది ఆరోగ్యకరమైన చర్మం, జుట్టును నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది.


**రక్తహీనత నివారణ – నాడీ వ్యవస్థ ఆరోగ్యం:**

బోటీలో ఐరన్, విటమిన్ బి12 వంటి కీలక పోషకాలు ఉన్నాయి. రక్తంలో ఆక్సిజన్ సరఫరాకు ఐరన్ అవసరం కాగా, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి12 తప్పనిసరి. రక్తహీనతతో బాధపడే వారికి, అలాగే నాడీ వ్యవస్థ సంబంధిత సమస్యలు ఉన్నవారికి బోటి కూర చాలా ప్రయోజనకారిగా ఉంటుంది. ఇది శరీరంలోని ముఖ్యమైన జీవక్రియలకు మద్దతు ఇస్తుంది.

**జీర్ణక్రియ – బరువు నియంత్రణ:**

బోటి కూరలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి అనుకూలమైన ఆహారం. అలాగే, డయాబెటిస్ ఉన్నవారికి కూడా బోటి కూర అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. మలద్ధకాన్ని నివారించి.. గట్ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ మొత్తం శరీర ఆరోగ్యానికి కీలకం.

**చర్మం – ఎముకల ఆరోగ్యం:**



బోటి కూరలో కొల్లాజెన్ అధికంగా ఉంటుంది. కొల్లాజెన్ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది ఎముకలకు దృఢత్వాన్ని అందించి, కీళ్ల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**



బోటి కూర అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దీనిలో కొవ్వు, కొలెస్ట్రాల్ కూడా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్న వారు దీనిని ఎక్కువగా తినకుండా మితంగా తీసుకోవడం మంచిది. మొత్తంగా, బోటి కూర మన సాంప్రదాయ ఆహారంలో ఒక విలువైన భాగం. దీనిని సరైన పద్ధతిలో, మితంగా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం.. అపారమైన బలాన్ని పొందవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు.



## వరుస నష్టాలకు బ్రేక్.. సెన్సెక్స్ ం776, నిఫ్టీ ం228


ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం రాణించాయి. పశ్చిమాసియా ఘర్షణలు తాత్కాలికంగా చల్లబడటంతో చమురు ధరలు దిగొచ్చాయి. దీంతో వరుసగా ఐదు సెషన్లలో సూచీల నష్టాలకు బ్రేక్ పడింది. ఐటీ, బ్యాంక్స్, కన్జూమర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. సెన్సెక్స్ 776.01 పాయింట్లు లాభపడి 76,835.78 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 228.50 పాయింట్లు ఎగబాకి 23,995.95 వద్ద ముగిసింది. సెన్సెక్ 30లో హెచ్‌డీఎఫ్‌సీ, పవర్‌గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాల్లో ముగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.90వద్ద ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 87.93 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,089.43 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**లాభాలకు కారణాలు ఇవీ..**

పశ్చిమాసియాలో దాడులకు తాత్కాలికంగా బ్రేక్ పడటంతో చమురు మంటలు చల్లారాయి. దీంతో ఇంధన దిగుమతులు, ద్రవ్యోల్బణ ఆందోళనలు తగ్గాయి. దీంతో దేశీయ మార్కెట్ సూచీలు లాభాలబాట పట్టాయి. టాటా కన్జూమర్, ఎన్‌టీపీసీ, ఐడీఎఫ్‌సీ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ షేర్లలో ర్యాలీ మార్కెట్లకు కలిసొచ్చింది. ఫెడ్ వడ్డీ రేట్లు యథాతథంగా కొనసాగుతాయన్న అంచనాలు కూడా సూచీలను బలపరిచింది




## ఇన్ఫోసిస్‌కు రూ. 2 కోట్ల జరిమానా విధించిన ఫ్రాన్స్



దేశీయ ఐటీ సేవల కంపెనీ ఇన్ఫోసిస్‌కు ఫ్రాన్స్‌లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగుల పని వేళలను నమోదు చేసే వ్యవస్థ అక్కడి కార్మిక చట్టాలకు పూర్తిగా అనుగుణంగా లేదని తేలడంతో, ఫ్రెంచ్ కార్మిక శాఖ విభాగం సంస్థపై 1,75,000 యూరోల(మన కరెన్సీలో రూ. 2 కోట్ల) జరిమానా విధించింది. స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఇన్ఫోసిస్ ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, కొన్ని వర్గాల టైమ్ రికార్డింగ్‌లో విశ్వసనీయత, ఆడిట్ చేయగల సామర్థ్యం, పర్యవేక్షణ వంటి అంశాల్లో లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని తెలిపింది. అయితే ఈ జరిమానా తమ ఆర్థిక పరిస్థితి, వ్యాపార కార్యకలాపాలు లేదా మొత్తం పనితీరుపై ప్రభావం ఉం డదని కంపెనీ స్పష్టం చేసింది. ఇదే సమయంలో వ్యాపార పనితీరుకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో ఇన్ఫోసిస్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 12.2 శాతం పెరిగి రూ. 7,769 కోట్లకు చేరగా, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 14 శాతం పెరిగి రూ. 48,211 కోట్లకు చేరింది.

# డార్క్ వెబ్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా డేటా




ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ ఆఫ్ బరోడా తీవ్రమైన సైబర్ భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోంది. బ్యాంక్ సర్వర్ల నుంచి సుమారు 1 టెరాబైట్ (1టీబీ) సమాచారాన్ని దొంగిలించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచామని ఒక హ్యాకర్ ప్రకటించడం తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ డేటాలో లక్షలాది మంది కస్టమర్ల పేర్లు, మొబైల్ నంబర్లు, ఆధార్ వివరాలు, సేవింగ్స్, కరెంట్ అకౌంట్ల సమాచారం.. లోన్ రికార్డులతో పాటు బ్యాంక్ అంతర్గత ఆడిట్ నివేదికలు ఉన్నట్లు సైబర్ సెక్యూరిటీ పరిశోధకులు తెలిపారు. అయితే పాస్‌వర్డ్‌లు, పిన్‌లు, యూపీఐ కోడ్‌లు లేదా ఓటీపీలు లీక్ అయినట్లు ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ, కస్టమర్ వివరాలు బహిర్గతం కావడం పెద్ద చర్చకు దారితీసింది.

**ఈ నివేదికలపై స్పందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా యాజమాన్యం..**

తమ వద్ద అత్యంత భద్రమైన సైబర్ ప్రోటోకాల్స్ ఉన్నాయని స్పష్టం చేసింది. ఒక ఉద్యోగికి చెందిన ఈమెయిల్ అకౌంట్ హ్యాక్ కావడం వల్ల మాత్రమే కొంత సమాచారం అనధికారికంగా యాక్సెస్ అయ్యిందని, ఆ ముప్పును వెంటనే పసిగట్టి నిరోధక చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. అత్యంత కీలకమైన 'కోర్ బ్యాంకింగ్ సిస్టమ్స్' సురక్షితంగా ఉన్నాయని, ప్రధాన సర్వర్లలోకి హ్యాకర్లు ప్రవేశించలేదని బ్యాంక్ భరోసా ఇచ్చింది. ఈ ఘటనపై సమగ్ర ఫోరెన్సిక్ విచారణ ప్రారంభించడమే కాకుండా, ఆర్‌బీఐ, సెర్ట్-ఇన్ వంటి నియంత్రణ సంస్థల మార్గదర్శకాలను పాటిస్తూ దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలిపింది. అధికారికంగా 1 టీబీ డేటా లీక్ వ్యవహారంపై పూర్తి స్థాయిలో ఇంకా ధృవీకరించనప్పటికీ, కస్టమర్ల వ్యక్తిగత వివరాలు సైబర్ కేటుగాళ్ల చేతికి చిక్కితే 'టార్గెటెడ్ ఫిషింగ్' దాడులు పెరిగే ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్యాంక్ ప్రతినిధులుగా నమ్మిస్తూ నకిలీ ఎస్సెమ్మెస్‌లు, ఇ-మెయిళ్లు లేదా ఫోన్ కాల్స్ చేసి ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు రాబట్టడానికి మోసగాళ్లు ప్రయత్నించవచ్చు. అంతేకాకుండా ఆధార్, బ్యాంక్ వివరాలతో నకిలీ లోన్ దరఖాస్తులు లేదా ఫోర్జరీ కేవైసీల రూపంలో 'ఐడెంటిటీ థెఫ్ట్' జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా కస్టమర్లు ఎవరితోనూ వ్యక్తిగత పిన్, ఓటీపీ వివరాలను పంచుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు.



## నేటి గ్యాస్ సిలిండర్ ధరలు

గత నెలలో గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదలపై ప్రజలు ఆందోళన చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల(జులై) ఒకటో తేదీన కేంద్ర ప్రభుత్వం హోటళ్లు, రెస్టారెంట్లు తదితర వ్యాపారులకు ఊరటనిస్తూ కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించింది. 19 కేజీల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ. 183 తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 3,191గా ఉంది. ఇక, గృహ వినియోగ ఎల్‌పిజి ధరల్లో ఎలాంటి మార్పులు లేవు. ప్రస్తుతం(జులై 27) తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

**గ్యాస్ సిలిండర్ ధరలు..**

హైదరాబాద్: రూ. 994.00
వరంగల్: రూ. 1013.00
విశాఖపట్నం: రూ. 950.00
విజయవాడ: రూ. 966.50
గుంటూరు: రూ. 966.50

ప్రభాతవన సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi గురువారం 30-7-2026

## యాగాల ద్వారా ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి

### యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి దంపతులు



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ బాలచక్రం 91వ విశ్వ శాంతి మహాయాగ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య 9 రోజు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాల మేరకు నిర్వహిస్తున్న ఆయుత చండీ, అతిరుద్ర మహాయాగంలో భాగంగా పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు శ్రీ రుద్ర సహిత మృత్యుంజయ పాశుపతస్త్ర హోమములు చండ్రగ్రహ హోమములు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాధవి దంపతులు హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, యాగాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ రైతులు పాడి పంటలతో చల్లగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు అన్నారు. సాయంత్రం 5 గంటలకు శత సహస్ర లక్ష పార్థీవలింగా లకు పంచామృత మరియు విశేష అభిషేక క్రమర్చనలు నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ఈ మహాయాగ మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు కోరారు. కార్యక్రమంలో, మున్సిపల్ చైర్ పర్సన్ బ్యాంగి రత్నమాల ఆనంద్ కుమార్, నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు, ఎస్సీ ఎస్టీ కమిషన్ జిల్లా సభ్యులు జిల్లెల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, రమాకాంత్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాయకులు రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, గోవింద్ కృష్ణయ్య, సురేందర్ రెడ్డి, సురేష్, దొరమోని గణేష్, భాస్కర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోసూరి రమేష్ గౌడ్ మృతి మాకు తీరని లోటు

### నివాళులర్పించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సింగిడి):** సుడా మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరి రమేష్ గౌడ్ మృతి పట్ల రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆవేదన వెందారు. రమేష్ మృతి కాంగ్రెస్ పార్టీకే కాక తనకు వ్యక్తిగతంగా తీరనిలోటని తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రి టౌన్ ఏరియా పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ధ్వత్వన కోసూరి రమేష్ స్వగృహంలో సంతాపసభ నిర్వహించారు. సంతాపసభ రమేష్ మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఖమ్మం నగరంలోని కోసూరి స్వగృహానికి వెళ్లి నివాళులర్పించిన తుమ్మల మాట్లాడుతూ రమేష్ ఆది నుంచి తన వెంటే ఉంటూ మంచి రాజకీయ నాయకుడిగా పేరుపొందారన్నారు. నిరాడంబర జీవితం గడిపిన రమేష్ గొప్పవ్యక్తి అన్నారు. రమేష్ గౌడ్ మరణం పార్టీకి, స్థానిక ప్రజలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఈ కష్ట సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు గుండె నిబ్బరాన్ని, మనో ధైర్యాన్ని ప్రసాదించాలని తుమ్మల ఆకాంక్షించారు. మంత్రి తుమ్మలతో పాటు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పలువురు నాయకులు, బంధు మిత్రులు అందరు లిరమేష్ గౌడ్ సంతాప సభలో ప్రసంగించారు. లిరమేష్ తోలి తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొన్నారు. లిరమేష్ మృతి తమ అందరికీ తీరని లోటు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిడిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా, మాజీ మేయర్ పూనకొల్లు నీరజలి మరియు లికాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలి ఎత్తున పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ వెంకటరమణారెడ్డి



**గద్వాల ప్రతినిధి (సింగిడి):** రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. సోమవారం అయిజ పట్టణంలోని (రాయచూరు రోడ్డు) ఉత్తనూర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మార్గంలో వెళ్తున్న అన్ని వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల్లో ఏ వస్తువులు తీసుకెళ్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు, తదితర వివరాల తెలుసుకొని అందుకు సంబంధించిన పర్మిట్ పత్రాలు పరిశీలించారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పర్మిట్ల తోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ను పరిశీలించారు. నిషేధిత వస్తువులు రవాణా చేయరాదని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు వాహనంలో ఉండాలని సూచించారు. పత్రాలు సరిగా లేని 4 వాహనాలకు ఫైన్ విధించినట్లు తెలిపారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది నరసన్న గౌడ్ ఉన్నారు.

## సుజాతనగర్ మండల సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి

ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పిస్తున్నాం
కొత్తగూడెం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం
ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
రూ.1.95కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**కొత్తగూడెం,(సింగిడి):** కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల రూపురేఖలు మార్చేలా సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. సుజాతనగర్ మండల పరిధిలోని కార్పొరేషన్ డివిజన్‌లో రూ. 1.95 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకు స్థాపన చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుజాతనగర్ కార్పొరేషన్ ప్రాంతంగా మారిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ప్రతీ గ్రామంలో తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సుజాతనగర్ నుండి శివాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు అందుబాటులోకి తెచ్చామన్నారు. సుజాతనగర్‌లో మున్సిపల్ సబ్ డివిజన్ కార్యాలయ ఏర్పాటుతోపాటు, సింగభూపాలెం చెరువుకట్ట అభివృద్ధి కోసం రూ. 5.5 కోట్లు మంజూరు కానున్నట్లు వెల్లడించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ (న్యాక్) కేంద్రం మంజూరైందని, అదేవిధంగా నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రగతికి అవసరమైన నిధుల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనులు వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, సొసైటీ అధ్యక్షులు మండే హనుమంతరావు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, మున్సిపల్ కమిషనర్ సుజాత, కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ భారతి, ఏఓ నర్మద, విద్యుత్ శాఖ ఏఈ కిషన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు మండల నాయకులు వీర్ల మల్లేష్, దుర్గాప్రసాద్, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

### ఇద్దరు నిందితుల అరెస్ట్,రిమాండ్





**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళ అదృశ్యం (మిస్సింగ్) కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. అప్పులు తీర్చుకోవడానికి పరిచయం ఉన్న మహిళను దారుణంగా హత్య చేసి, ఆమె వద్ద ఉన్న సొత్తును అపహరించిన ఇద్దరు నిందితులతో పాటు, ఆ సొత్తును కొనుగోలు చేసిన మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను ఎస్పీ డా. వినీత్ పత్రికా సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 15వన మద్దూరుకు చెందిన శాంతమ్మ (45) అనే మహిళ కనిపించడం లేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, ఆమె కదలికలను పరిశీలించగా ఇద్దరు వ్యక్తులతో కలిసి పలు ప్రాంతాల్లో తిరిగినట్లు సమాచారం సేకరించారు. విచారణలో భాగంగా పెద్దరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తిని, అతనితో పాటు ఉన్న భాస్కర్ అనే మరొక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారని తెలిపారు. నిందితులిద్దరికీ శాంతమ్మతో గత 5-6 ఏళ్లుగా పరిచయం ఉన్నట్లు వెల్లడైందన్నారు. నిందితులకు తీవ్రమైన అప్పుల భారం ఉండటంతో, వాటిని తీర్చుకోవడానికి శాంతమ్మను హత్య చేయాలని పథకం పన్నినట్టు తమ విచారణలో వెల్లడైందని తెలిపారు. పథకం ప్రకారం ఆమెను ఒక నిర్మానుష్య (ఏకాంత) ప్రాంతానికి తీసుకెళ్లి, స్కార్ఫ్‌తో ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. అనంతరం ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించి, నారాయణపేటలోని ఒక బంగారు షాప్‌లో విక్రయించి నగదు పొంది ఆ డబ్బును వాడుకున్నారని తెలిపారు. నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా చెరువు వద్ద పడేసిన శాంతమ్మ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిర్వహించారు. హత్యకు గురైన మహిళ నుంచి దోచుకున్న సొత్తును, విక్రయించగా వచ్చిన నగదును పోలీసులు రికవరీ చేసి మీడియా ముందు ఉంచారు. హత్య చేసిన ఇద్దరు నిందితులతో పాటు, ఎలాంటి రశీదు లేకుండా దొంగిలించిన సొత్తును కొనుగోలు చేసిన షాపు యజమాని పై కూడా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన కొడంగల్, కోస్గి సిఐ, మద్దూరు ఎస్ హెచ్ ఓ, పర్యవేక్షించిన డీఎస్పీ తో పాటు పోలీస్ బృందాన్ని ఎస్పీ అభినందించారు. లిప్రజలకు, వ్యాపారులకు ఎస్పీ హెచ్చరికలు, సూచనలులి,మహిళలు ఎంతటి పరిచయస్తులైనా సరే, ఇంటి సభ్యులకు చెప్పకుండా నిర్మానుష్య ప్రాంతాలకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లకూడదు. బయటకు వెళ్లే సమయంలో ఇంట్లో కచ్చితంగా సమాచారం ఇవ్వాలని సూచించారు.

స్వర్ణకారులు, షాపుల యజమానులు బిల్లులు లేదా సరైన పత్రాలు లేకుండా గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బంగారం, వెండి లేదా ఇతర వస్తువులను కొనుగోలు చేయకూడదు. అలా కొనుగోలు చేస్తే నేరంలో భాగస్వాములుగా భావించి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** నగరంలోని పలు రోడ్లు, వంతెనల అభి వృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని దేవీ రోడ్డు, రైల్వే స్టేషన్, నాందే వాడ వంతెన ( ఆర్ వోబీ) పొడిగింపు (అదనపు పనులు) చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, నాందేవాడ వంతెన వద్ద కేవలం రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయని ఈ నేపథ్యంలో సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎల్లమ్మ గుట్ట వద్ద మరొక రైల్వే రన్వే ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ. 170 కోట్లు మంజూరు కావాలన్నారు. అలాగే నిజామాబాద్ లోని రేడియో స్టేషన్ నుంచి ముదక్ పల్లి పాత జిపి ఆఫీస్ వరకు రూ. 30 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్డు కోసం ప్రతిపాదించడం జరిగింది. అలాగే వర్ని జంక్షన్ నుంచి నిజామాబాద్, డిచ్ పల్లి, ఇందల్వాయి, భీంగల్ మీదుగా కమ్మర్ పల్లి వరకు 107 కిలోమీటర్ల పొడవుతో కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనను అందజేశారు.

## మత్స్యకారులపై దాడి హేయమైన చర్య..

### నర్సాయిపల్లి సర్పంచును సస్పెండ్ చేయాలి

నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యకార సొసైటీ చైర్మన్ వాకిటి ఆంజనేయులు
కేసరి సముద్రం అధ్యక్షుడు తెప్ప బాబు







**నాగర్ కర్నూల్ (సింగిడి):** నాగర్ కర్నూల్ మండలం నర్సాయపల్లి గ్రామంలో మత్స్యకారులపై దాడి చేయడం హేయమైన చర్య అని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మత్స్యకార సొసైటీ చైర్మన్ వాకిటి ఆంజనేయులు నాగర్ కర్నూల్ కేసరి సముద్రం అధ్యక్షుడు తెప్ప బాబు ఆధ్వర్యంలో మత్స్యకారులు సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లి రిజర్వాయర్లో ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొంది గుడిపల్లి, గౌరీదేవి పల్లి గ్రామాలకు చెందిన 171 మంది మత్స్యకారులతో సొసైటీ ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నామని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన ఇతర కులస్తులు రిజర్వాయర్ లో చేపల వేట చేస్తున్నారని వారిని అడ్డుకోబోయిన మత్స్యకారుల పై మారునాయధాలతో దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తూ జీవనోపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామస్తులు గత మూడు సంవత్సరాలుగా అడపాదడపా మా పై దాడులకు పాల్పడు తూనే ఉన్నారని కానీ నర్సాయిపల్లి గ్రామ సర్పంచ్ మత్స్యకారుల పై చేయి చేసుకోవడం సమంజసం కాదని ప్రజా ప్రతినిధిగా ఉంటూ దాడులకు పూనుకోవడం సరైనది కాదని సర్పంచ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గుడిపల్లి రిజర్వాయర్లో మత్స్యకారుల హక్కులను కాపాడాలని కలెక్టరేట్ ఏ వో కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## పాలమూర్ యూనివర్సిటీ వీసీపై ఫిర్యాదు



**మహబూబ్ నగర్ (సింగిడి):** విజన్ ఇండియా 2047ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పాలమూర్ యూనివర్సిటీకి నిధులు కేటాయించి, ఆదేశాలు జారీ చేసిన కూడా పట్టించుకోకుండా పాలమూర్ యూనివర్సిటీ ప్రాంగణం లో కాకుండా ఒక ప్రైవేటు ప్రాపర్టీ అయిన కన్హా శాంతివనంకు మార్చడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ యుజిసి చైర్మన్, కేంద్ర విద్యా శాఖ మంత్రి లకు సోమవారం ఫిర్యాదు చేశారు. మహబూబ్ నగర్ కు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాన్హా శాంతివనానికి విజన్ ఇండియా కార్యక్రమాన్ని మార్చడం పట్ల అందుకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొంటూ ఆయన సోమవారం మెయిల్ ద్వారా జాతీయ స్థాయి అధికారులకు మంత్రులకు ఫిర్యాదులు అందించారు. విజన్ ఇండియా కార్యక్రమాన్ని ఇక్కడి నుంచి తరలించడం, పాలమూరు యూనివర్సిటీ వీసీ వారి బృందం నిర్ణయం తీసుకోవడం వల్ల ఉమ్మడి పాలమూరు జిల్లా యావత్తు ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్న విషయాన్ని యుజిసి (యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్) చైర్మన్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహల్లాద జోషి కి ఈమెయిల్ ద్వారా పంపుతూ పాలమూరు ప్రజల నిరసనను తెలియ జేశారు. విజన్ ఇండియా కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లో పాలమూరు యూనివర్సిటీ ప్రాంగణంలోనే నిర్వహించాలని హర్షవర్ధన్ రెడ్డి పట్టుపట్టారు. లేకుంటే న్యాయ పోరాటం చేసేందుకైనా తాను సిద్ధమని ఆయన సూచించారు.

## శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో మెడికల్ కిట్ల పంపిణీ



**నిజామాబాద్(సింగిడి)::** శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. తిర్మన్ పల్లి, నల్లవెల్లి, సిర్నాపల్లిలోని జిల్లా ప్రభుత్వ పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మెడికల్ కిట్లను అందజేశారు. పాఠశాలలో అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్సను అందించేం దుకు వీలుగా మెడికల్ కిట్స్ లను అందజేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బృందం నరోత్తం రెడ్డి, ముత్యం, నరేష్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలపై ప్రభుత్వశీ నిర్లక్ష్యం వీడాలి..

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్.



**నాగర్ కర్నూల్ (సింగిడి):** గురుకుల పాఠశాలలో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థంగా మారిందని ప్రమాదకర ఘటనలు నివారణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.

రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులు తరచూ అస్వస్థకు గురవుతున్నారని ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఫ్యాన్ గుడిపడి విద్యార్థులు గాయాలయ్యాయన్నారు. ఇలా తరచూ సంఘటనలు చోటు చేసుకోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. జరిగిన సంఘటనలపై విద్యాశాఖ సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని అన్ని గురుకులాల పాఠశాలల్లో భవనాల భద్రత ఫ్యాన్లు విద్యుత్ వ్యవస్థ ఆహార నాణ్యత తాగునీరు పారిశుధ్యం తదితరు అంశాలపై ప్రత్యేక తనిఖీ నిర్వహించాలని బీసీ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కార్ల నిరంజన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక సుధాకర్ శ్రీనివాసులు గంగోజి రాజు శిరీష జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరులను సంరక్షించుకోవాలి

తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా చర్యలు
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి.
పీఎం ఇంటర్న్ షిప్ పథకంపై అవగాహన అవసరం.



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో (సింగిడి):** ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో వాటర్ మరియు శానిటేషన్ మిషన్ సమీక్ష సమావేశం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం గురించి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్, శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాలల సంరక్షణకు ముందుండాలన్నారు. ఈనెల 29న ఎంపీడీవోలు చైర్మన్ గా తమ మండలాల్లో ఎల్ నినో, జలసిరి, వివిజి రాంజీ, విద్య, తదితర అంశాలపై మండల ప్రజా పరిషత్ సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంపై నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ఫలితంగా వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, శిక్షణ సమయంలో స్టైఫండ్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పథకానికి సంబంధించిన గోడపత్రికలను పలువురు జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. సమావేశాల్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, డిడబ్ల్యూఓ సునంద, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, మిషన్ భగీరథ ఈఈ పరమేశ్వరి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జలసిరిపై అవగాహన కల్పించిన సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి , (సింగిడి):** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జలసిరి కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తలకొండపల్లి ఎంపీడీవో సీతారామమ్మ మాట్లాడుతూ, వర్షపాతం తగ్గిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భూగర్భ జలాల సంరక్షణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు ఫార్మ్ పాండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏఈఓ త్రిలోక్య మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేసే ఆకుతడి పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్ల నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాఘవేందర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌వోలు,బీఎల్ఏలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** బోధన్ మండలం ఏరాజ్ పల్లి గ్రామంలో బోధన్ డి ఎల్ పి ఓ నాగరాజు సోమవారం పర్యటించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాజిక్ సోక్ పిట్(ఇంకుడు గుంతలు), బోరువెల్ రీఛార్జ్ పిట్స్, రైతుల పొలాలలో ఫారం పాండ్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి రాకుండా చూడాలంటే నీటి సంరక్షణే ఏకైక మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ దాస్ గౌడ్, ఉప సర్పంచ్ పవన్, గ్రామ సెక్రటరీ సతీష్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 52 ఫిర్యాదులు: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



**గద్వాల బ్యూరో (సింగిడి):** ప్రజావాణి ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం మొత్తం 52 ఫిర్యాదులు ప్రజల నుంచి వచ్చాయన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణితో పాటు సీఎం ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో పూర్తిస్థాయిలో పరిష్కారం కానందున సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆర్జీలు పెండింగ్ ఉండకుండా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుకు జన జాగరణ, ఎమ్మెల్యే గంగులకు వినతిపత్రం

**పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం అసెంబ్లీలో గళం విప్పుతామని గంగుల కమలాకర్ హామీ**



**కరీంనగర్, (సింగిడి):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం (టీఎస్సీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన జాగరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘం ప్రతినిధులు కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌ను ఆయన శిబిర కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను విన్న గంగుల కమలాకర్.. సీపీఎస్ ఉద్యోగుల తరఫున అసెంబ్లీలో గళం విప్పుతామని, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, జూలై 11న ప్రారంభమైన జన జాగరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటిస్తూ 119 మంది ఎమ్మెల్యేలను కలుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 2.60 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రధాన ఆకాంక్ష పాత పెన్షన్ పునరుద్ధరణేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు నెలకు కేవలం 3,000 నుంచి 4,000 వరకు మాత్రమే పెన్షన్ అందుతోందని, ఈ మొత్తంతో కుటుంబ పోషణ కూడా కష్టసాధ్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్సీపీఎస్ ఈయూ ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, (సింగిడి):** చొప్పదండి ప్రధాన రహదారిపై తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రహదారులు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతి, మిగిలిన నిర్మాణం, సర్వీస్ రోడ్లు, భూసేకరణ, డ్రైనేజీ తదితర అనుబంధ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. నిర్మాణ ప్రాంతంలో ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణతో పాటు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, సంబంధిత రెవెన్యూ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఓవర్‌బ్రిడ్జి పూర్తయితే కరీంనగర్––చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రైల్వే గేటు వద్ద ఎదురయ్యే నిరీక్షణకు ముగింపు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో రహదారులు––భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కుమారస్వామి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కిరణ్, సహాయ ఇంజనీర్ మధు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పారమిత విద్యార్థుల ప్రతిభకు హనుమ అవార్డులు

**తిరుపతి మహతి కళాక్షేత్రంలో ఆకట్టుకున్న విద్యార్థులను అభినందించిన పారమిత యాజమాన్యం**



**కరీంనగర్, (సింగిడి):** స్థానిక మంకమ్మతోటలోని పార మిత ఉన్నత పాఠశాల విద్యార్థులు తిరుపతి మహతి కళాక్షేత్రంలో జూలై 18 నుంచి 26 వరకు నిర్వహించిన 26వ వార్షిక జాతీయ స్థాయి కూచిపూడి నృత్యోత్సవంలో ప్రతిభ కనబర్చి "హనుమ అవార్డులు" అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు ప్రశాంత్ తెలిపారు. భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత–సాంస్కృతిక శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థిని ఎం. శాన్వి, 7వ తరగతి విద్యార్థినులు హెచ్. లాస్యశ్రీ, సీహెచ్. దేవాన్షి, ఎం. ఆరాధ్య, 6వ తరగతి విద్యార్థులు ఏ. వైష్వి, కె. శ్రీనిధి, ప్రథమ్ మోక్షిత్, బి. ఐశ్వర్య పాల్గొని విశిష్ట ప్రదర్శన ఇచ్చారు. వారి ప్రతిభను గుర్తించి అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపకులు బి.ఎన్. రెడ్డి హనుమ అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.యం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, నాట్య గురువు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సేవాకు వారధి జయన్న ఫౌండేషన్

**పాఠశాల లో స్వచ్ఛమైన నీరు అందించడం అభినందనీయం .. వాటర్ ప్యూరిఫైయర్లు, వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే**





**జమ్మికుంట, (సింగిడి):** హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, విద్యార్థుల ఆరోగ్యం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జయన్న ఫౌం డేషన్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మండలం లోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆధునిక వాటర్ ప్యూరీఫైర్లను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. అలాగే రాజపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి వాటర్ ప్లాం ట్‌ను కూడా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిస్వార్థంగా పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో వారికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సంకల్పంతో జయన్న ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్లు వాటర్ ప్లాంట్లను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం పరిధి లోని సుమారు పది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో లక్షల రూపాయల విలువచేసే వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన జయన్న ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. "విద్యార్థులే దేశ భవిష్యత్తు వారికి నాణ్యమైన విద్యతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యత అని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఆత్మవి శ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తులో పెట్టే ప్రతి అడుగు సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవు తుందని తెలిపా రు. చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని దశలవారీగా అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రకటించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాభ్యాస వాతావరణం కల్పించేందుకు అవసరమైన తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ గండె శ్రీనివాస్, తిరుమల్, ముత్యం రాజు, సర్పంచ్ మల్ల రెడ్డి, రాజు, స్థానిక నాయకులు, జయన్న ఫౌం డేషన్ ప్రతినిధులు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో పాఠశాలకు శౌచాలయాలు విద్యార్థుల సమస్యకు పరిష్కారం

**చొప్పదండి జడ్పీ పాఠశాలలో ఐదు శౌచాలయాల నిర్మాణానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చొరవ**



**కరీంనగర్, (సింగిడి):** చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శౌచాలయాల కొరతతో ఎదుర్కొం టున్న ఇబ్బందులను గుర్తించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే స్పందించారు. పాఠశాలలో 227 మంది బాలురకు ఒకే శౌచాలయం ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రభుత్వ నిధులతో నిర్మాణ ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉండటంతో, సంస్థల సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా శౌచాలయాలు నిర్మించాలని నిర్ణయించారు. మంత్రి ఆదేశాల మేరకు మలయప్ప ఫౌండేషన్ ప్రతినిధులు హెచ్‌పీసీఎల్ సీఎస్ఆర్ నిధులతో పాఠశాల ఆవరణలో ఐదు శౌచాలయాల నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల సమస్యను గుర్తించి తక్షణమే స్పందించిన మంత్రి బండి సంజయ్‌కు, నిర్మాణానికి సహకరిస్తున్న సంస్థకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు ఆరుతడి పంటలవైపు దృష్టి సారించాలి

**మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ ... అందుబాటులో ఆరుతడి పంటల విత్తనాలు**



**జమ్మికుంట, (సింగిడి):** ప్రస్తుతం నెలకొ న్న ఎల్నినో వాతావరణ పరిస్థుల కు అనుగుణంగా రైతాంగం ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని సూచిస్తూ మండల స్థాయిలో అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతు వేదికల్లో ఈనెల 27 నుండి 29 వరకు రైతులకు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశించడం జరిగిందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వఆదేశాలు అనుసరించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతువేదిక నందు కంది, పెసర, మొక్కజొన్న, నువ్వులు, కూరగాయ విత్తనాలనుఅందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. అందుబాటులో ఉన్న విత్తనాలే కాకుండా ఆముదం, వేరుశెనగ, మినుములు మరే ఇతర పంటలను సాగు చేయదలచిన రైతులు ఆబాది జమ్మికుంటరైతువేదిక నందు ఉన్నస్టాల్ యజమానికి గాని, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి కి గానీ తెలియపరిస్తే, వాటిని సమకూర్చడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ఎల్ నీనో ప్రభావం తో వర్షలోటు నవంబర్ నెల వరకు ఉండే అవకాశం ఉన్నందున, తక్కువ నీటితో సాగు అయ్యే ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నేరుగా రైతులకే వారి మొబైల్ నంబర్లపై వాతావరణ సూచనలు అందిస్తూ ఆరుతడి పంటలను సాగు చేయాలని అప్రమత్తం చేయడం జరిగింది. గ్రామాలలో ఉన్న వ్యవసాయ శాఖ అనుబంధ వాట్సఅప్ గ్రూపులలో కూడా ఇట్టి వాతావరణ పరిస్థితులలో సాగు చేయవలసిన పంటలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు పంచుకోవడం జరుగుతుందని, రైతు సోదరులు ప్రభుత్వ సూచనలననుసరించి పంటల సాగు చేసుకుని వర్షాభావ పరిస్థితులను అధిగమించగలరని కోరడం జరిగింది.

పత్తి పంట బెట్ట పరిస్థితులకు లోనట్టయితే 19–19–19 లేదా 13–0–45 ఎరువులను ఎకరాకి ఒక కిలో చొప్పున నానో యూరియాతో కలుపుకొని పిచికారి చేయవచ్చును, తద్వారా పంట బెట్టను తట్టుకుంటుంది అని తెలిపారు.

## అల్ఫోర్స్‌లో కలాంకు ఘన నివాళి

**కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు డాక్టర్ నరేందర్ రెడ్డి పిలుపు**



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ సమీపంలోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ కలాం భారతదేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, అంతరిక్ష, రక్షణ రంగాల అభివృద్ధికి విశేష కృషి చేసి దేశానికి గర్వకారణంగా నిలిచారని అన్నారు. పోఖ్రాన్––2 అణు పరీక్షల్లో ఆయన పోషించిన పాత్ర చారిత్రాత్మకమని, ఆ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారం ప్రదానం చేసిందని పేర్కొన్నారు. 2002 నుంచి 2007 వరకు రాష్ట్రపతిగా ప్రజల మనసులు గెలుచుకున్న కలాం, చివరి క్షణం వరకు విద్యార్థులకు బోధిస్తూ యువతకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడని కొనియాడారు. విద్యార్థులు కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, రెండు నిమిషాల మౌనం పాటించి డాక్టర్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులకు ఈపీఎఫ్‌పై అవగాహన సదస్సు



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది కార్యాలయ సిబ్బందికి ఈపీఎఫ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్‌లో ఉద్యోగి నుంచి 12 శాతం, యాజమాన్యం (మున్సిపాలిటీ) నుంచి 12 శాతం చొప్పున జమ అవుతుందని వివరించారు. ఈపీఎఫ్ సభ్యుడు మరణించి నట్లయితే నామినీకి సుమారు ?2.5 లక్షల నుంచి ?7 లక్షల వరకు బీమా ప్రయోజ నాలు లభించే అవకాశం ఉందని, అర్హత మేరకు భార్యకు పెన్షన్, పిల్లలకు విద్యా సహాయం (స్టైపెండ్) వంటి ప్రయోజనాలు కూడా అందుతాయని తెలిపారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈపీఎఫ్ నామినేషన్ పూర్తి చేసి, భార్య, పిల్లల వివరాలను నమోదు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజేటి రమేష్ (సెక్షన్ సూపరింటెండెంట్), జి. అనిల్ (సీనియర్ అసిస్టెంట్), జి. రాజిరెడ్డి (మున్సిపల్ మేనేజర్), ఐ రమేష్ (శానిటరీ ఇన్‌స్పెక్టర్), మున్సిపల్ కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణలో సైనికుల త్యాగాలు చిరస్మరణీయం

**యువతలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందాలి: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కలాం వర్ధంతి సందర్భంగా అమరవీరులకు ఘన నివాళి:**



**కరీంనగర్, (సింగిడి):** దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్న భారత సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని, యు వత వారిని ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కార్గిల్ విజయ్ దివస్, భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ సరిహద్దుల్లో తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో దేశ భద్రత కోసం విధులు నిర్వర్తిస్తున్న జవాన్ల సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తాను 2009లో శ్రీనగర్, కార్గిల్ ప్రాంతాలను సందర్శించిన సందర్భంగా భద్రతా దళాలు ఎదుర్కొన్న పరిస్థితులను ప్రత్యక్షంగా చూశానని గుర్తు చేశారు. అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ––కాశ్మీర్‌లో శాంతి, అభివృద్ధి నెలకొన్నాయని పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశ రక్షణ రంగ బలోపేతానికి విశేష కృషి చేశారని, పోఖ్రాన్ అణు పరీక్షలతో భారత్ ప్రపంచ వేదికపై తన సామర్థ్యాన్ని చాటిందని తెలిపారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత సైన్యం సాంకేతికంగా మరింత బలోపేతమైందని అన్నారు. అలాగే వికసిత్ భారత్––2047 లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి బాధ్యతాయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో అమరవీరులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులను మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మి ప్రకాశ్, కర్రె పద్మ అనిల్, గాజా రమా శివరాం, పదవీ విరమణ పొందిన సైనికులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గాజుల శ్రీనివాస్ మృతి బాధాకరం

**అంతిమయాత్రలో పాల్గొన్న పింగిలి రమేష్**



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ తనుగుల గ్రామానికి చేరుకుని గాజుల శ్రీనివాస్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గాజుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి ఆ కుటుంబానికి తీరనిలోటు అని చిన్ననాటి నుండి శ్రీనివాస్ తనకు మంచి స్నేహితుడు అని తెలిపారు. శ్రీనివాస్ ఆకస్మిక మృతి తో ఆ కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయిందని ఆ భగవంతుడు ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు వెంకటరెడ్డి తోపాటు పలువురు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## జమ్మికుంట––భూపాలపల్లి బస్సు సర్వీసులు ప్రారంభం

**ప్రయాణికులకు తగ్గనున్న ప్రయాణ దూరం**



**జమ్మికుంట, (సింగిడి)::** జమ్మికుంట నుంచి భూపాలపల్లికి కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ బస్సులు ప్రతిరోజూ జమ్మికుంట నుంచి ఉ.7.30, 9.45లకు, మ. 12.30, 2.45 గంటలకు బయలు దేరుతాయని తెలిపారు. జమ్మికుంట బస్టాండ్ నుండి ఇల్లంతకుంట సిరిసేడు మొగుళ్ళపల్లి, చిట్యాల, జడలపేట మీదుగా భూపాలపల్లి చేరుకుంటాయని పేర్కొన్నారు. ప్రయాణికులు, విద్యార్థులు ఈ రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు.

## యువతపై దమనకాండకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత

**యువతపై కేసులు ఎత్తివేసి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, బండి సంజయ్ స్పందించాలని డిమాండ్**

**మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, (సింగిడి):** నీట్ పరీక్షా పత్రాల లీక్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేసిన యువతపై పోలీసులు బాష్పవాయువు, లాఠీచార్జి, పెల్లెట్ గన్స్‌తో దాడి చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మౌనం వీడి యువతకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆవేశపూరిత ప్రసంగాలతో యువతను రెచ్చగొట్టడం కాకుండా, వారి హక్కుల కోసం పోరాడిన సమయంలో చిత్తశుద్ధితో స్పందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. నీట్ అంశంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, నిరసనల్లో పాల్గొన్న యువతపై నమోదైన క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన విధంగా యువతకు 21 ఏళ్ల వయస్సులోనే చట్టసభలకు పోటీ చేసే అవకాశం కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నాపత్రాల లీకులు, పోటీ పరీక్షల రద్దులు జరిగినప్పటికీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా గ్రూప్–1తో పాటు పలు పోటీ పరీక్షలు నిర్వహించి సుమారు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడీ రమేష్, ఎల్లారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, షబానా మహ్మద్ షెహన్నా, సాయిరాం, ముల్కల యోన, మాసుం ఖాన్, జిలుకర రమేష్, బత్తుల రాజ్‌కుమార్, ఇమామ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా పల్లె మహేష్ గౌడ్

**నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షుడు**



**జమ్మికుంట, (సింగిడి)::** బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా పల్లె మహేష్ గౌడ్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పల్లె మహేష్ గౌడ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం, బీసీ విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి సంస్థ బలోపేతానికి కృషి చేయాలి అని రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ తెలిపారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కి, రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ కి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**ధర్మపురి (సింగిడి):** డీఏపీ ఎరువులను గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) కంటే ఎక్కువ ధరలకు విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం మండ లంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, వివిధరకాల ఎరువుల నిల్వలు, కొనుగోలు రసీదులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అవసరమైన మేర ఎరువులను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ప్రస్తుతం డీఏపీకి అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఎంఆర్పీ ధరలకే విక్రయాలు జరపాలని స్పష్టం చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్‌లను ప్రతిరోజూ నవీకరించ డంతో పాటు ప్రతి దుకాణం ముందు ఎరువుల లభ్యత, ధరలను తెలిపే బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. యూరియా నిల్వ లను కూడా పరిశీలించిన అధికా రులు, ప్రస్తుత వానాకాల సీజన్‌కు సరిపడా నిల్వలు అందుబా టులో ఉన్నాయని తెలిపారు. మండలంలో యూ రియా కొరత తలెత్తకుండా తగిన నిల్వలు ఉంచాలని, యూరియా విక్రయాలు తప్పనిసరిగా యూరి యా బుకింగ్ యాప్ ద్వారానే నిర్వహించాలని డీలర్లకు సూచించారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
SINGIDI తెలుగు దినపత్రిక
Singidi
గురువారం 30-7-2026

# నిఘా వ్యవస్థ పటిష్టపర్చాలి

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి) :** వేరే ప్రాంతాలనుండి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థ పటిష్ట పరిచి చుట్టూ ప్రక్కల వారితో పోలీసు సిబ్బంది సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచిం చారు. మంగళవారం నగరంలోని 3వ పోలీస్ స్టేషన్ ను సీపీ తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహిం చారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవల సిన చర్యలపై పలు సూచనలు అందజేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచ నలు చేశారు. ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివార ణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తు న్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసము యువతను ఎల్లప్పుడూ చైతన్యవంతులను చేయాలని, అన్ని ప్రాంతా లలో డ్రగ్స్ వాడకం నిషేధం అని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది 24 గంటలపాటు తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవా లని,ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. సీపీ వెంట నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్, టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, ఎస్సై హరిబాబు, 2వ ఎస్ఐ నారాయణ, సిబ్బంది ఉన్నారు.

# అన్నదాతలను, సైనికులను సన్మానించుకోవడం గొప్ప విషయం

**స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య**



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి) :** దేశానికి వెన్నుముక్క రైతు అయితే దేశ ప్రజలను దేశ సమైక్యతను సౌభ్రతత్వాన్ని చాటి చెప్పేది దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టేది సైనికుడని అలాంటి అన్నదాతలను సైనికులను సన్మానించుకోవడం ఎంతో శుభ పరిణామమని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల, టిఎంఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని అలాగే కేంద్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశభక్తిపై చైతన్య కార్యక్రమాలను పురస్కరించుకొని పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మానసిక వికలాంగులకు యోగా, డ్రాయింగ్, పెయింటింగ్, పాటల పోటీలను నిర్వహించారు. టిఎంఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటి వీరేశం వారి మనవడు తాటి స్తోత్ర కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం సైనికులకు అలాగే రైతులను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమం ద్వారా సైనికులను రైతులను ఘనంగా సన్మానించడం ఎంతో సంతోషకరమన్నారు. అలాగే స్నేహ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఇన్ని సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొని దివ్యాంగ మానసిక విద్యార్థుల ఉన్నతీ కోసం స్నేహ సొసైటీ నిర్వాహకులు ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సిబ్బంది సేవా ఎంతో అభినందనీయమన్నారు.. ఇప్పటివరకు ఎంతోమందిని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో నిలిపే స్థాయికి తీసుకురావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.. ఇంకా చాలామంది దివ్యాంగ విద్యార్థుల్లో వెలుగులు నింపేందుకు నిరంతరంగా కృషి చేస్తుండడం వారి పట్టదల ఆశయ సాధనకు చెప్పుకోదగ్గ విషయం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చేపట్టిన మానసిక దివ్యాంగ విద్యార్థులైనప్పటికీ కూడాను సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమంతో పాటు స్నేహ సొసైటీ విద్యార్థులు ప్రదర్శించిన నాటక ప్రదర్శన,పాడిన పాటలు నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారని వారు తెలిపారు. తమ వంతు బాధ్యతగా స్నేహ సొసైటీ దివ్యంగా విద్యార్థుల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, జిల్లా విశ్రాంత సైనికుల సంఘం అధ్యక్షుడు సుర హర ప్రసాద్, శ్రీ నూతన వైశ్య పాఠశాల అధ్యక్షుడు ఇంగు శివప్రసాద్, కార్యదర్శి కొండ సత్య ప్రసాద్, మాజీ సైనికులు బాదావత్ రాజేందర్, రేకాజి రాజేశ్వర్, రైతులు అబ్బగోని గంగాధర్ గౌడ్, వరికూటి మాల కొండారెడ్డి, ఒంటిపల్లి శ్యామ్ కుమార్ లను స్నేహ సొసైటీ ,టిఎంఆర్ ఫౌండేషన్ ఘనంగా సన్మానించారు.

# జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే**



**కల్వకుర్తి (సింగిడి) :** మాజీ కేంద్రమంత్రి దివంగత సూదిని జైపాల్ రెడ్డి 7వ వర్ధంతిని పురస్కరించుకుని కొట్ర చౌరస్తాలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో విలువలకు కట్టుబడి ప్రజాసేవ చేసిన అరుదైన నాయకుడు జైపాల్ రెడ్డి అని కొనియాడారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఆయనకున్న ప్రత్యేక గుర్తింపు, ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్,మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి,హరికిషన్ రెడ్డి,సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

**ఢిల్లీలో కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**



**హైదరాబాద్ , (సింగిడి) :** :కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పలువురు కేంద్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, టీఆర్ ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర తదితరులకు వినతిపత్రాలు అందజేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ పాస్ లను గత కోవిడ్ సందర్భంగా రద్దు చేశారని, ఈ సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తూ జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని వారు కోరారు. జర్నలిస్టులకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించే విషయం పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, బుడిగె మల్లేష్ ,పర్కాల సమ్మయ్య గౌడ్, కె.రమాదేవి, పద్మనాభరావు,నాయకులు గోపాల్, మోయిజ్ వివిద జిల్లాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దతుండ్ల ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో అభివృద్ధి పనుల ప్రారంభం**
**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకారంతో రోడ్డు నిర్మాణం**
**గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం చేతుల మీదుగా పనుల ప్రారంభం**

**మల్హర్, (సింగిడి) :** మల్హర్ రావు మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ పనులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు చొరవతో మంజూరైనట్లు నాయకులు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మల్హర్ రావు ఉప సర్పంచ్ తల్లా రవీందర్, వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్, పింగళి వంశీ, మంత్రి రాజసమ్మయ్య, కందుగుల రాజశేఖర్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మరిన్ని పనులు కూడా దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు. గ్రామస్థులు రోడ్డు పనులు ప్రారంభమైనందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిద్రపోతున్నది పాలకవర్గమా.. లేక అధికారులా?

**ఆన్సాన్పల్లి-గొర్లవీడు ప్రధాన రహదారి దుస్థితిపై బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రాజ్కుమార్ (ఢిల్లీ రాజు) ఆగ్రహం**



**మల్హర్ , (సింగిడి) :** ఆన్సాన్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడి తండా నుంచి గొర్లవీడు వెళ్లే ప్రధాన రహదారి స్వల్ప వర్షానికే పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకుడు బానోత్ రాజ్కుమార్ (ఢిల్లీ రాజు) ఆరోపించారు. మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ సమస్యను ఇప్పటికే పలుమార్లు గ్రామసభలో పాలకవర్గం, గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. గ్రామసభలో సమస్యలను నమోదు చేయడం మినహా రహదారి మరమ్మతులపై కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు. పత్రికల ద్వారా ప్రభుత్వ అధికారులకు కూడా పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు కాలినడకన కూడా ప్రయాణించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాపాలన" పేరుతో గొప్పలు చెప్పుకునే పాలకవర్గం ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించాలని, ఆన్సాన్పల్లి--గొర్లవీడు ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని బానోత్ రాజ్కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పాలకవర్గం, సంబంధిత అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు.

# ఉద్యమకారులను వెంటనే గుర్తించి, ఆదుకోవాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ డిమాండ్**



**మల్హర్, (సింగిడి):** మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షు లు బూడిద సతీష్ అధ్యక్షతన ఉద్యమకారుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కమిటీ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం వచ్చి సమయం గడుస్తు న్నా ఇంకా కమిటీలతోనే కాలం వెళ్లదీయడం ఏంటని ప్రశ్నించిన ఆయన, దశాబ్దంన్నర పాటు తమ వృత్తులు, వ్యాపారాలు, కుటుంబాలను పక్కన పెట్టి తెలంగాణ కోసం అంకితమైన ఉద్యమకా రులు నేడు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే బలమైన ఉద్యమంగా సాగిన తెలంగాణలో, ఇతర రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, జార్ఖండ్ తరహాలోనే ఉద్యమకా రులను గుర్తించి ఆదుకోవాలని, వారికి తక్షణమే సంక్షేమ పథకాలు, పెన్షన్లు, హెల్త్ కార్డులు అందజే యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం వచ్చి 10 ఏళ్లు దాటినా కనీస గుర్తింపు లేకపోవడం దౌర్భాగ్యమని, ఇకనైనా కేకే కమిటీ సూచనలు, సలహాల పేరుతో కాలయాపన చేయకుండా త్వరితగతిన ఉద్యమ కారులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయ కులు షేక్ చాంద్ పాష, చొప్పరి రాజు, కోట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు సాగు చేయాలి

**కలెక్టర్ కె. హైమావతి**



**నంగునూరు (సింగిడి):** ఎల్నీనో ప్రభావం కారణంగా ఆగస్టు చివరి వారం నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, రైతులు వరి సాగును తగ్గించి నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంట మార్పిడి, ఎల్నీనో ప్రభావం, వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల స్థితి, ఆయిల్ పామ్ సాగుపై రాష్ట్రవ్యాప్తంగా రైతులు, అధికారులకు దిశానిర్దేశం చేయగా, నంగునూరు మండలం నర్మేట రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జూన్, జూలై నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదని, ప్రస్తుతం చిరుజల్లులు పడుతున్నప్పటికీ ఆగస్టు చివరి వారం నుంచి సెప్టెంబర్లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశముందని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. జిల్లాలో రైతులు సంప్రదాయంగా వరి సాగుపైనే ఆధారపడుతున్నారని, ఒక ఎకరం వరికి అవసరమైన నీటితో ఐదు ఎకరాల ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని, ప్రస్తుతం భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతుండటంతో వరి ఏపుగా పెరిగే సమయంలో నీటి కొరత తీవ్రంగా ఏర్పడి పంట ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల రైతులు కందులు, పప్పుదినుసులు, రాగులు, సజ్జలు, కొర్రలు, ఇతర మిల్లెట్ పంటలు, ఆముదం వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని, నర్మేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉన్నందున ఆయిల్ పామ్ సాగును విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, అందులో అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని సూచించారు. అలాగే అడపాదడపా కురుస్తున్న వర్షపు నీటిని వృథా కాకుండా వీబీ-జీరామ్ పథకం కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ రీఛార్జ్ నిర్మాణాలు, బోర్వెల్ రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టి ప్రతి నీటి చుక్కను భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని, ఈ కార్యక్రమాల్లో ప్రతి గ్రామంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి, స్థానిక సర్పంచ్ శనిగరం స్వాతి బాబు, పీఏసీఎస్ ఛైర్మన్ కోలా రమేష్, మైపాల్ రెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఫిన్లాండ్ విద్యా వ్యవస్థపై నేడు సీఎం సమీక్ష..

**సమీక్షలో పాల్గొనున్న నేలకొండపల్లి యంఈవో.**
**స్థానిక ఉపాధ్యాయులు ఘన సన్మానం.**

**పాలేరు (సింగిడి) :** ఫిన్లాండ్ విద్యా వ్యవస్థ పై రాష్ట్ర బృందం జరిపిన ఆధ్యాయన బృందం తో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సమీక్ష చేయనున్నారు. ఈ మేరకు సమీక్షకు ఫిన్లాండ్ బృందం ప్రతినిధి, నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు హాజరుకానున్నారు. ఏప్రిల్ 18 నుంచి 26 వరకు ఫిన్లాండ్ లో పర్యటించారు. బృందం ప్రతినిధి గా ఉన్న నేలకొండపల్లి యంఈవో చలపతిరావు ను సమీక్షకు హజరు కావాలని సీయంవో ను ఉత్తర్వులు అందాయి. అక్కడి విద్యా విధానం ను సీఎం కు సమీక్ష లో వివరించనున్నారు. విద్యా లో దూసుకెళ్లేందుకు అక్కడి 'ప్రభుత్వం తీసుకుంటున్న విధి, విధానాలను వివరించనున్నారు.

సీఎం' సమీక్షలో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భంగా బుధవారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో నేలకొండపల్లి మండల ఖ్యాతిని పెంచాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్కుమార్, స్వామి, మాధవ్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి.వెంగళరావు, బీ.శ్రీనివాస్, తొర్తి సురేష్, కోటేశ్వరరావు, చీనా తదితరులు పాల్గొన్నారు.



# వెనుకతండాకు చెందిన చింటూ కనబడుటలేదు



**వెల్దుర్తి చేగుంట, (సింగిడి):** ఉమ్మడి చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో న మాసాయి పేట మండలం వెనుక తండాకు చెందిన వ్యక్తి కనబడ డం లేదు అని పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా వివరాల్లోకెళ్తే ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు మాలోత్ చింటూ తండ్రి కిమ్య వయసు 19 సంవత్సరాలు, కులం లంబాడా, గ్రామం వెనుక తాండ నడమితాండ గ్రామపంచాయతీ మాసాయి పేట మండలం పుట్టు మూగ, చెవిటి , మానసిక వైఖల్యం కలదు. తేదీ 27. 07. 2026 నాడు సాయంత్రం అందజ 5.00 గంట లకు వెనుక తండా లో ఐడియాల్ స్కూల్ బస్సులో ఎక్కి పెద్ద శివనూర్ బస్ స్టాప్ దిగి నాడు, అక్కడి నుంచి కనిపించట్లేదు. ఈ రోజు తేదీ 28. 07. 2026 నా అతని తండ్రి మాలోత్ కిమ్య తండ్రి సంగ్య మంగళవారం ఫిర్యాదు చేయగా, చేగుంట యస్ ఐ, పి బిక్య నాయక్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. ఇట్టి వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే చేగుంట పోలీస్ స్టేషన్ పి భీక్య నాయక్ 8712581724,కి తెలుపగలరు.

# మాజీ మంత్రిని పరామర్శించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి (సింగిడి):** గత కొన్ని రోజుల క్రితం స్వస్థతకు గురై అనారోగ్యంతో బాధపడుతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మాజీ మంత్రి జక్కుల చిత్తరంజన్ దాస్ నీ కల్వకుర్తి పట్టణంలో నీ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణ రెడ్డి ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన తో పాటు పి సి సి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుస్తకాల రాహూల్,పాల్గొన్నారు.

# ముఖ్యఅతిథిగా నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి



**కీసర, (సింగిడి):** దేశంలోనే అగ్రగామి మారుతి సుజుకి డీలర్ సంస్థ వరుణ్ మోటార్స్ ప్రేవేట్ లిమిటెడ్ అత్యాధునిక సాంకేతిక, శక్తివంతమైన పనితీరు, అదునాతన భద్రత ప్రమాణాలతో రూపొందించిన నూతన బ్రెజ్జా టర్బో బూస్టర్జెట్ వాహనాన్ని రాంపల్లి షోరూంలోలి ఘనంగా ఆవిష్కరించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాహనాన్ని ఆవిష్కరిం చారు. సరికొత్త 2026 మారుతి సుజుకి బ్రెజ్జా భారత మార్కెట్లో అధికారికంగా విడుదలైంది. దీని ప్రారంభ ఎక్స్ షోరూ మ్ ధర ?7.40 లక్షలు. కొత్త మోడల్లో డిజైన్, ఫీచర్లు, భద్ర త, ఇంజిన్ ఎంపికల్లో పలు అప్డేట్లు ఉన్నాయని తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

**ఎంపీడీవో శేషగిరి శర్మ**



**మిర్యాలగూడ (సింగిడి):** మిర్యాలగూడలో మండలంలోని 46 గ్రామపంచాయతీల్లో జూలై 29న గ్రామసభలు నిర్వహించి సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ జలసిరి, విబిజిరాంజీ పథకాల కింద నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిపాదనలను త్వరగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మూలగుంట్ల వీరమ్మ పార్థివదేహానికి బిఆర్ఎస్ నాయకుల నివాళులు



**ఖమ్మం, (సింగిడి)::** ఏన్కూర్ మండలం రాయమా దారం గ్రామానికి చెందిన మూలగుంట్ల వీరమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ఆజ్మీరా వీరు నాయక్ రాయమా దారం సందర్శించి, వీరమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల నాయకులు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,కొనకాంచి కొండా గ్రామ నాయకులు బాబులాల్ మరియు ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### లింగోజిగూడ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా
## అహర్నిశలు కృషి చేస్తా: కందికంటి శ్రీధర్ గౌడ్



**ఎల్బీనగర్, (సింగిడి):** డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందికంటి శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కామేశ్వరరావు నగర్ కాలనీ మైనార్టీ నాయకులు శ్రీధర్ గౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, డివిజన్‌కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవ చేసే అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇంచార్జ్ మధుయాష్కిగౌడ్ లతో పాటు పార్టీ పెద్దలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఆరుతడి పంటల సాగుతోనే రైతులకు లాభాలు: ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి



**వేములపల్లి, (సింగిడి):** ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మంచి లాభాలను ఆర్జించవచ్చని ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం రైతు వేదికలో నిర్వహించిన 'రైతు నేస్తం, విత్తనమేళా' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ వానాకాలం సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఈ నేపథ్యంలో ఆయకట్టు రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన పెసర, మినుము, కంది, నువ్వులు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే ఈ పంటల ద్వారా ఆశించిన స్థాయిలో దిగుబ డులు సాధించవచ్చని పేర్కొన్నారు. చెరువులు, బావులు, బోర్ల కింద అందుబాటులో ఉన్న నీటి లభ్యత ఆధారంగానే మోతాదులో వరి సాగు చేపట్టి, మిగిలిన భూముల్లో మెట్ట పైర్లను సాగు చేసుకోవడం వల్ల మేలు జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా, వరి సాగు చేసిన పొలాల్లో కూడా గట్ల వెంట కంది సాగు చేస్తే అదనపు ఆదాయం లభించి వ్యవసాయం లాభదాయకంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కిశోర్‌నాయక్, ఏఈఓలు రమేష్, షఫి, స్థానిక రైతులు మాధవరెడ్డి, పుల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ తహాశీల్దార్ కార్యాలయంలో
## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**రాజేంద్రనగర్, (సింగిడి):** రాజేంద్రనగర్ తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎ.ఇ.ఆర్.ఓ, తహాశీల్దార్ బొమ్మ రాములు కీలక సమావేశం నిర్వహించారు. లక్ష్మీగూడ, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, గగన్‌పహాడ్, శాస్త్రిపురం, బుద్వేల్ ప్రాంతాలకు సంబంధించిన వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడూతూ... సంబంధిత ప్రాంతాల పరిధిలోని 86 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1,07,441 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. వీరిలో ఇప్పటివరకు 53,264 మంది ఓటర్ల డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఇంకా 47,714 మంది డిజిటైజేషన్ కావలసి ఉందని తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను సమావేశంలో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లందరూ వెంటనే ఎన్యుమరేషన్ ఫారమ్‌లను నింపి, సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లకు అందజేసేలా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో పోలింగ్ కేంద్రాల వర్గీకరణ/పునర్వ్యవస్థీకరణ అంశంపై కూడా చర్చించారు. ఎన్యుమరేషన్ ఫారమ్స్ ఇంకా సమర్పించని ఓటర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ బొమ్మ రాములు విజ్ఞప్తి చేశారు.

## మంత్రికి వినతి పత్రం అందజేత



**కాటారం, (సింగిడి):** కాటారం మండల కేంద్రం గారేపల్లి గ్రామ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి, కాంగ్రెస్ నాయకుడు గోనే మహేష్ మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ. 2.60 కోట్లు, మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 1 కోటి మంజూరు చేయాలని వారు మంత్రిని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధి పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రికి కొట్టే శ్రీహరి, జాడి మహేశ్వరి, గోనే మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### వర్షాభావ పరిస్థితులపై
## ప్రజలకు అవగాహన..
### నేడు ప్రత్యేక గ్రామసభ



**భిక్కనూర్, (సింగిడి)::** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జలసిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించనున్నారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి బాల్యాల రేఖ సుదర్శన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వర్షాభావ పరిస్థితులు, వాటి ప్రభావం, నీటి సంరక్షణ, నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించను న్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, రైతులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ అధికారులు కోరారు.

# రోడ్లపై గుంతల రాజ్యం... ప్రజల ప్రయాణానికి పరీక్ష

### వర్షాలతో మరింత అధ్వాన్నంగా మారిన రహదారులు
### ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న గుంతలు









**రేవల్లి (సింగిడి)::** "అభివృద్ధికి రహదారులే ప్రాణాధారం" అని చెప్పుకుంటున్నా, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం అందుకు భిన్నమైనపరిస్థితులు కనిపిస్తున్నాయి. వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని పలు గ్రామాలను కలిపే రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో పరిస్థితి మరింత దిగజారింది. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో అసలు రహదారి ఎక్కడ, గుంత ఎక్కడ అనే పరిస్థితి నెలకొంది. రేవల్లి–తల్పునూరు, రేవల్లి–నాగాపూర్, రేవల్లి–కొంకలపల్లి, రేవల్లి–కేశంపేట తదితర మార్గాల్లో అనేక చోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. ప్రతిరోజూ ఈ మార్గాల్లో ప్రయాణించే ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు,వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించే ప్రయత్నంలో ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించే రైతులు సమయానికి గమ్యస్థానానికి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటల రవాణా ఖర్చులు కూడా పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లే రోగులకు కూడా ఈ రహదారులు సమస్యగా మారాయి. అంబులెన్స్‌లు వేగంగా వెళ్లలేక విలువైన సమయం వృథా అవుతోందని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా నిత్యం ఈ రోడ్లపైనే ప్రయాణించాల్సి వస్తోంది. వర్షం పడిన రోజుల్లో గుంతల్లో నీరు నిలవడంతో వాహనాలు జారిపడే ప్రమాదం అధికమవుతోంది. రాత్రివేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృతమవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా నాణ్యమైన రహదారులను నిర్మించాలని, దెబ్బతిన్న ప్రాంతాలను వెంటనే మరమ్మతు చేయాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారుల సమస్యను ప్రాధాన్యంగా తీసుకుంటేనే గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత ప్రయాణానికి మార్గం సుగమమవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### డ్రై డే లో దుబ్బాక పురపాలక
### కమిషనర్ మహేష్ కుమార్



**దుబ్బాక, (సింగిడి)::** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలరని దుబ్బాక పురపాలక కమిషనర్ ఎ. మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణంలోని 14వ వార్డులో ఉన్న మైనారిటీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, సమీకృత బాలుర వసతి గృహంలో వార్డు కౌన్సిలర్ తునికి సురేష్తో కలిసి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటశాల, భోజనశాల, శౌచాలయాలను పరిశీలించిన కమిషనర్, పరిసరాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగింపజేసి బ్లీచింగ్ పౌడర్, ఇతర క్రిమిసంహారక రసాయనాలను చల్లించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై డ్రై డే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వసతి గృహాలు, విద్యాసంస్థల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు విద్యార్థులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని సూచించారు. నీటి తొట్టెలు, డ్రమ్ములు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు, అపరిశుభ్రత కారణంగా ఈగల ద్వారా అతిసార వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# గ్రామాభివృద్ధిపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టాలి





### ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్

**అమరచింత, (సింగిడి):** గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి నరేంద్ర కుమార్ అన్నారు. ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి మండల ప్రత్యేక అధికారి నరేంద్ర కుమార్ హాజరయ్యారు. ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మొదట వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరుపై నివేదికలు సమర్పించారు. విద్యాశాఖ ఇరిగేషన్ శాఖ ఆర్డబ్ల్యూఎస్ మహిళా సమాఖ్య ఈజీఎస్ ఐసిడిఎస్ పంచాయతీరాజ్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు సమర్పిస్తుండగా సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులకు విన్నవించారు. గ్రామాలలో తాగునీటి వ్యవస్థను కుండా చూడాలని అంతర్గత రహదారులను మరమ్మతులు చేపట్టాలని వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలని వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టనున్నట్లు సంబంధిత అధికారులు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఎంపీ ఓ రాజు, ఏ పీ ఓసువర్ణ, ఏపీఎం పారిజాత పంచాయతీరాజ్ ఏఈ నరేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూదిని జైపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### 7వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళి



**ఆమనగల్లు, (సింగిడి):** మాజీ కేంద్రమంత్రి దివంగత సూదిని జైపాల్ రెడ్డి 7వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లిపట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, స్థానిక నేతలతో కలిసి ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో విలువలకు కట్టుబడి ప్రజాసేవ చేసిన అరుదైన నాయకుడు జైపాల్ రెడ్డి అని కొనియాడారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఆయనకున్న ప్రత్యేక గుర్తింపు, ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు ధనుంజయ, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, నాయకులు అప్పం శ్రీను, కొండల్ రెడ్డి, నిట్ట నారాయణ, వెంకట్ రెడ్డి, విజయ్ నాయక్, కాలే మల్లయ్య, గోల్డ్ రామ్, సేవాదళ్ దశరథం, గాజుల శ్రీను, పర్వతాలు, పూసల వెంకటయ్య, అండేకర్ రాజు, గాజుల సురేష్, అబ్దుల్ అలీమ్, కండె సాయి, అబ్దుల్ కరీం, కొప్పు రాఘవేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, శ్రీధర్ నాయక్, శ్రీను నాయక్, కొప్పు శ్రీశైలం, జగన్, సుక్క వెంకటయ్య, ఉపసర్పంచ్ నాయక్, శ్రీను, కుమార్ గౌడ్, పర్వతాలు, నాజర్, గౌస్, రఫీ, శంకర్ నాయక్, అబ్దుల్ రహీం, రాంబాబు, నరేందర్, కోట రామక్రిష్ణ, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే మర్రి



**మల్కాజిగిరి, (సింగిడి):** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్‌నగర్ డివిజన్‌లోని ఐ ఎన్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు అనిత, లక్ష్మణ్, కృష్ణ, శ్రీనివాస్, సుభాష్, సాయికుమార్, నాయకులు అనిల్, వెంకటేష్, మల్లేశ్, నర్సింగ్ రావు, గణేష్, సుధాకర్, కిషన్, సతీష్, నరహరి, స్థానిక బస్తీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా 100వ
## మెగా 'రైతునేస్తం' కార్యక్రమం



**కాటారం, (సింగిడి):** రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'రైతునేస్తం' కార్యక్రమం 100వ ఎపిసోడ్‌కు చేరుకున్న సందర్భంగా మంగళవారం మండలంలోని రైతు వేదికలో మెగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆధునిక సాగు పద్ధతులు, పంటల నిర్వహణలో పాటిం చాల్సిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ, వ్యవసాయ విస్తరణ అధికా రులు (ఏఈఓలు) పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా చర్చిం చారు. వ్యవసాయంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సూచనలు అందించారు. మెరుగైన దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, పంటల నిర్వహణలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాటారం మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ
### సర్పంచ్ శైలజ దంపతులు



**గద్వాల ప్రతినిధి (సింగిడి):** జోగులాంబ గద్వాల జిల్లా బిజ్వారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం ఆదర్శవం తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీ మతి శైలజ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారు లకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలక మని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులైన చిన్నారికి చేరవేయడంలో అంగన్‌వాడీ సిబ్బంది విశేష కృషి చేస్తున్నారని అభినందించారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగాలనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. చిన్నారుల విద్య, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ విషయం లో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకో వాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహి ళ లు, తల్లిదండ్రు లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులతో కలిసి సర్పంచ్ దంపతులు ఆప్యాయంగా ముచ్చటించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ముత్తారంలో భూముల రీ-సర్వేపై అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి (సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో భూముల రీ–సర్వేపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ, రీ–సర్వేతో భూములకు స్పష్టమైన హద్దులు ఏర్పడి, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఆధునిక డీజీపీఎస్ సాంకేతికతతో సర్వే చేపట్టి ప్రతి భూమికి ప్రత్యేక మ్యాప్, భూధార్ సంఖ్య కేటాయించనున్నట్లు చెప్పారు. మండలం లోని ముత్తారం, భీమదేవరపల్లి, రత్నగిరి, మాణిక్యాపూర్, కొప్పూర్, ముస్తఫాపూర్ గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

singidinews@gmail.com



## ఆదర్శకుటుంబం నుంచి
# సంపూర్ణ పాత్ర పరిచయం

విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' నుంచి చిత్రబృందం మరో ఆసక్తికర గ్లింప్స్‌ను విడుదల చేసింది.

రోజుకో కొత్త వీడియోతో సినిమా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న మేకర్స్, తాజాగా ఈ చిత్రంలో వెంకటేష్ కూతురిగా, చిట్టిబాబు గారాలపట్టిగా నటిస్తున్న సంపూర్ణ (యువినా పార్థవి) పాత్రను పరిచయం చేశారు. పరిచయమైన ప్రతి ఒక్కరితో ప్రేమలో పడే జెన్‌జీ కూతురి పాత్రలో సంపూర్ణ కనిపించబోతుంది. ఇక త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వినోదాత్మక ఘట్టాలతో నిండిన ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంలో నారా రోహిత్, నివేతా పేతురాజ్, రావు రమేష్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

సినిమా సింగిడి
Cinma Singidi

గురువారం
30-7-2026

# పెళ్లిచూపులు మూవీకి పదేళ్లు

## దర్శకుడిగా తరుణ్ భాస్కర్‌కు హిట్
## నటులుగా విజయ్ దేవరకొండ, రీతూవర్మలకు గుర్తింపు




తెలుగు సినీ పరిశ్రమలో చిన్న సినిమాగా విడుదలై సంచలన విజయాన్ని అందుకున్న 'పెళ్లిచూపులు' విడుదలై జులై 29 పదేళ్లు పూర్తి చేసుకుంది. విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా నటించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 2016లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా, తెలుగు సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. దర్శకుడిగా తరుణ్ భాస్కర్ పరిచయమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు సమర్పణలో రాజ్ కందుకూరి, యష్ రంగినేని సంయుక్తంగా నిర్మించారు. సహజమైన కథనం, వినోదభరితమైన సంభాషణలు, కొత్త తరహా స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ సినిమా, అప్పటి వరకు పెద్దగా గుర్తింపు లేని పలువురు ప్రతిభావంతులకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టింది. 'పెళ్లిచూపులు' విజయ్ దేవరకొండ కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. సోలో హీరోగా ఆయనకు ఇది తొలి పెద్ద విజయం. సినిమాలో విజయ్ నటన, సహజమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా విజయంతో వరుస అవకాశాలు అందుకున్న విజయ్, ఆ తర్వాత 'అర్జున్ రెడ్డి', 'గీత గోవిందం' వంటి విజయాలతో స్టార్ హీరోగా ఎదిగారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రీతూ వర్మ తన సహజమైన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుని ప్రముఖ కథానాయికగా గుర్తింపు పొందింది. ఇక దర్శకుడు తరుణ్ భాస్కర్ తొలి సినిమాతోనే తన ప్రత్యేక శైలిని నిరూపించుకున్నారు. 'పెళ్లిచూపులు' తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ దర్శకుడిగా ఎదిగిన ఆయన, అనంతరం నటుడిగానూ తనదైన గుర్తింపు సంపాదించారు. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'పెళ్లిచూపులు' అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను కూడా సొంతం చేసుకుంది. ఈ చిత్రానికి రెండు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించాయి. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా 'పెళ్లిచూపులు' జాతీయ పురస్కారం అందుకోగా, ఉత్తమ మాటల రచయితగా దర్శకుడు తరుణ్ భాస్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. అలాగే 2016 సంవత్సరానికి గాను ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి విభాగాల్లో రెండు నంది అవార్డులు కూడా ప్రకటించబడ్డాయి. ఇందులో రీతూ వర్మ ఉత్తమ నటి అవార్డుకు ఎంపికయ్యారు. అయితే ఆ సమయంలో నంది అవార్డుల ప్రదానోత్సవం జరగలేదు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర సినీ పురస్కారాల్లో కూడా 'పెళ్లిచూపులు'కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ చిత్రాన్ని సెకండ్ బెస్ట్ మూవీగా ఎంపిక చేసి చిత్రబృందాన్ని సత్కరించింది. దీంతో విడుదలై పదేళ్లు పూర్తయినా 'పెళ్లిచూపులు' ప్రస్థానం ఇంకా కొనసాగుతూనే ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రెండు భాగాలుగా అల్లు, అట్లీల రాకా మూవీ

### వేయికోట్ల బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు.

## చకచకా స్పిరిట్ షూటింగ్ పూర్తి

### వందరోజుల్లో పూర్తి చేసేలా ప్లాన్

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలిం నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్- ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్ట్‌ల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బ్జడెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బ్జడెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.






## 8న గ్రాండ్‌గా
# టాక్సిక్
## ట్రైలర్ లాంచ్ ప్లాన్

యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది. భారీ స్థాయిలో రానున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఒకేసారి చిత్రీకరించారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా భాషల్లో డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఆగస్టు 26న 'టాక్సిక్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పాటలు నెట్టింట వైరల్ కాగా.. ట్రైలర్‌తో సినిమా అంచనాలు రెట్టింపు చేయాలని టీమ్ భావిస్తోంది. ఈ సినిమాలో బలమైన ఎమోషన్స్ ఉన్నాయని యశ్ అన్నారు. థియేటర్‌లో అందరూ ఆశ్చర్యపోతారన్నారు. యాక్షన్ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని.. 'టాక్సిక్'లో హాలీవుడ్ స్టంట్ కోఆర్డినేటర్ జేజే పెర్రీ రూపొందించిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. ఇందులో ఈ రాకింగ్ స్టార్‌కు జోడీగా తారా సుతారియా, నయనతార, రుక్మిణి వసంత్, కియారా అద్వాణీ, హ్యూమా ఖురేషీ మెరవనున్నారు.

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090